# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 25, ఆగస్టు 2026 16 పేజీలు






## ఖమ్మం వైద్యరంగంలో.. నవశకం

మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభోత్సవం

రూ.23.75 కోట్లతో అత్యాధునిక భవనాలు, సదుపాయాల కల్పన

కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యం

తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారికి అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు

హైదరాబాద్‌కు తరలింపు అవసరం తగ్గే అవకాశం

మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సాకారమైన కీలక ప్రాజెక్టు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజారోగ్య చరిత్రలో మరో కీలక అధ్యాయానికి నాంది పలికేందుకు ఖ మ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిద్ధమైంది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రి గడప తొక్కే రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వ ఆసు పత్రిలోనే అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన అత్యాధునిక 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు. తీవ్రమైన అనారోగ్యంతో, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకునే రోగులకు సత్వరమే అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ఈ సదుపాయం ఎంతో దోహదపడునుంది. ఇది కేవలం ఒక భవన ప్రారంభోత్సవం కాదు... ఖమ్మం జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం వేసిన మరో దృఢమైన అడుగుగా వైద్య వర్గాలు అభివర్ణిస్తున్నాయి. సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల వేసిన అడుగులు కృషి నేడు ఫలించింది.






## వన మహోత్సవ లక్ష్యాలు పూర్తి చేయాలి

రేపు జిల్లావ్యాప్తంగా భారీగా సామూహిక మొక్కలు నాటాలి

మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

కొత్తగూడెం, ఆగష్టు 24 ప్రభాతవార్త

వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

సోమవారం వన మహోత్సవ కార్య క్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా,




## చిరుతను చంపి చర్మం.. 17 గోర్లు! అమ్మకానికి బేరం.. నలుగురు అరెస్ట్

అటవీ జంతువులపై కిరాతకం.. డబ్బు కోసం వన్యప్రాణిని హతమార్చిన ముఠా

చర్మం, గోర్లతో కొనుగోలుదారుల కోసం వేట.. పోలీసులకు చిక్కిన నలుగురు

కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త, ఆగస్టు 24:
డబ్బు కోసం వన్యప్రాణిని హతమార్చి దాని చర్మం, గోర్లను అక్రమంగా విక్రయించేందుకు బేరసారాలకు దిగిన నలుగురు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. చింతూరు అటవీ ప్రాంతంలో గుంతలో చిక్కుకున్న చిరుతపులిని రాళ్లు, కర్రలతో కొట్టి, భాణాలు విసిరి చంపినట్లు నింది తులు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. వారి వద్ద నుంచి చిరుతపులి చర్మం, 17 గోర్లు స్వాధీనం చేసుకున్నారు. తాళ్లగొ మ్మూరులోని




## ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం

ప్రభుత్వ కుట్రలకు భయపడేది లేదు

అత్యుత్సాహం ప్రదర్శించే అధికారుల పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రతి ఒక్క కార్యకర్త,నాయకులు ఐక్యతతో ఉండాలి

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24
ఎన్ని కేసులు పెట్టి అణచివేయాలని చూసినా భయపడేది లేదని, ప్రజల పక్షాన నిలబడి గొంతు విప్పుతూ పోరాటం కొన సాగిస్తానని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,



## అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నోటీసులు జారీ చేసే సమయంలోనే అవసరమైన పత్రాలపై ఓటర్లకు అవగాహన

# ఏరియా హాస్పిటల్, వైద్యులపై, మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు



**సత్తుపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోని వంద పడకల ఏరియా హాస్పటల్ తీరుపై, పనిచేసే వైద్యుల పట్ల మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన ఆరోపణలు ఆధార, అర్ధ,రహితమైనవని గా ఇలాంటి ఆరోపణ లు చేయటం సరికాదని మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, మండల ,పట్టణ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, గాదే చెన్నారావులు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణంలో ఉన్న వంద పడకల ఏరియా హాస్పిటల్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వార న్నారు. ఆసుపత్రికి కావలసిన వసతులు, సౌక ర్యాలు, పరికరాలు ఏర్పాటుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఆసుపత్రిలో నీటి సమస్య కార ణంగా డయాలసిస్ సేవలకు అంతరాయం ఏర్పడుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే స్పందించి బోరు ఏర్పాటు చేసి ఆ సమస్య పరిష్కరించారని వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలో మెరుగుపడుతున్న సమయంలో వాటిని తప్పుగా చిత్రీకరించటం ద్వారా ఎమ్మెల్యే పై ప్రభుత్వం పై నిందలు వేసే ప్రయత్నం చేయటం మాజీ ఎమ్మెల్యే కు సరికాదని వారు హితవు పలికారు. అదేవిధంగా వంద పడకల హాస్పిటల్ లో వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలు గతం కంటే ఇప్పుడు మెరుగ్గా ఉన్నాయని, వైద్యులు ,సిబ్బంది, అందుబాటులో లేరని సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలలో నిజం లేదని, వాస్తవాలు తెలుసు కోకుండా ఆస్పత్రి సేవలపై ఇలాంటి ఆరోపణల చేయటం పద్ధతి కాదని చైర్పర్సన్ రెహానా కమల్ పాషా, భీమ్‌రెడ్డి సుబ్బారెడ్డి, గాదే చెన్నారావులు తీవ్రంగా ఖండించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వంద పడక ల ఆసుపత్రి నర్సింగ్ కళాశాల ప్రతిపాదన లు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని వారు విమర్శించారు. వాటిని ప్రజలకి అంకితం చేయటానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద కృషిచేసిపూర్తి చేయించారని వారుఅన్నారు. సింగరేణి సహకారంతో ఎంఆర్ఐ ,సిటీ స్కాన్, వంటి ఆధునిక వైద్య సేవలను సత్తుపల్లికి తీసుకురావడానికి ఎమ్మెల్యే ప్రయ త్నాలు చేస్తు న్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రేజర్లకు చెందిన గొల్లమందల శివ అనే రోగికి వైద్యం అందించ వద్దంటూ అగ్ర నాయ కుడు ఫోన్ చేశారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన వ్యాఖ్యలను వారు ఖండిం చారు. ఆ ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయట పెట్టా లని సంబంధిత వైద్యుడు గంగరాజు తో మాట్లా డగా తమకు ఎవరో ఫోన్ చేయలేదని తెలి పాం ని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో వాస్త వంగా సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టి కి తీసుకురావాలని లేనిపోని సమస్యలను సృష్టిం చి ప్రజల్లో గందరగోళం కలిగించవద్దని వారు సూచించారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ చల్ల గుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు వీరి వాడ నాగభూషణం, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, జి రామ్మోహన్ రెడ్డి, నాగుల్ మీరా, పయాజలి, సందీప్ గౌడ్, తదితరనాయకులు పాల్గొన్నారు.

## గురుకుల టెండర్లలో అక్రమాల ఆరోపణలు..

**సమగ్ర విచారణకు డిమాండ్**

**గ్రీవెన్స్‌లో వెండి పత్రం అందజేసిన స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్**

**కొత్తగూడెం, ఆగస్టు 24 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 9 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలకు చికెన్, మటన్ సరఫరా కోసం నిర్వహించిన టెండర్లలో నిబంధనలు అందరికీ సమానంగా అమలు చేయలేదని భద్రాద్రి జిల్లా స్వేరోస్ అధ్యక్షుడు ఆరోపించారు. ఆగస్టు 13న కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్, జోనల్ అధికారి, జిల్లా కోఆర్డినేటర్ సమక్షంలో జరిగిన టెండర్లపై పలు అనుమానాలు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జీఎస్టీ , రూ.2.50 లక్షల వ్యాపార పరిమితి, ఈఎండి, కుల ధృవీకరణ పత్రాలు, రెండేళ్ల ఐ టి ఆర్ , సరఫరా అనుభవం తదితర అర్హతలను అన్ని టెండర్దారులకు ఒకే విధంగా వర్తింపజేశారా అనేది పరిశీలించాలని కోరారు. ఇతర రాష్ట్రాల కుల ధృవీకరణ పత్రాలు, ఆధార్ చిరునామాలు, ఫస్సై ధ్రువీకరణ, సంస్థల రిజిస్ట్రేషన్లలో చికెన్/మటన్ సర ఫరా వంటి కార్యకలాపాలు ఉన్నాయా అనే అంశా లను కూడా ధృవీకరించాలని విజ్ఞప్తి చేశారు. టెండర్ గడువు ముగిసిన తర్వాత పత్రాలు సమర్పించడం, సంతకాలు లేని పత్రాలను స్వీకరించడం, కొంత మంది ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా జోక్యం చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నా యని తెలిపారు. టెండర్ దరఖాస్తులు, ఈ ఎండి, జిఎస్టి రిటర్నులు, ఐటిఆర్‌లు, కుల ధృవీకరణ పత్రాలు, అనుభవ ధ్రువ పత్రాలు, వెరిఫికేషన్ నివేదికలు, ఎల్1/ఎల్2 వివరాలు, వర్క్ ఆర్డర్లను పూర్తిగా పరిశీలించాలని కోరారు. విచారణ పూర్తయ్యే వరకు టెండర్ వర్క్ ఆర్డర్లు జారీ చేయకుండా నిలిపివేసి, అక్రమాలు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు టెండర్లను రద్దు చేసి అర్హులకు న్యాయం చేయాలని భద్రాద్రి జిల్లా స్వేరోస్ అధ్యక్షుడు కేసరి రవీందర్ కోరారు.

## గిరిజనుల హక్కులు, అభివృద్ధి కోసం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించిన సర్పంచ్



**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, ఆగస్టు 24**

రేగళ్ల రెవెన్యూ పరిధిలోని గిరిజనుల సమస్యలను జాతీయ స్థాయిలో పరిష్కరిం చేందుకు పెద్దతండా గ్రామ సర్పంచ్ లావుడ్యా పూర్ణచందర్ ముందడుగు వేశారు. జాతీయ ఎస్సీ/ఎస్టీ కమిషనర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి రేగళ్ల ప్రాంత గిరిజనులు ఎదుర్కొం టున్న పలు సమస్యలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా రేగళ్ల ప్రాంతంలో జరుగుతున్న బీటీ రోడ్డు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు ఇవ్వడం లేదని, ఎస్సీ కాలనీ, ఎస్టీ తండాల్లో సమాన అభివృద్ధి జరగడం లేదని, కెటిపిఎస్‌నవభారత్ సంస్థల సీఎస్ఆర్ నిధుల వినియోగంలో పారదర్శకత లేదని కమిషనర్ దృష్టికి తీసు కెళ్లారు. రూ.10 కోట్ల ఆర్ అండ్ బీ రహదారి పనులపై విచారణకు విజ్ఞప్తి:ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రేగళ్ల కరకవాగు రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదని, చెరువు మట్టిని ఉపయోగిస్తు న్నారని, ఇసుక, ఎంశాండ్‌కు బదులుగా క్రషర్ డస్ట్ వాడుతూ నాసిరకం పనులు చేస్తున్నారని ఆరోపించారు. ఎస్టిమేట్, బీవోక్యూ, మెటీరియల్ టెస్ట్ రిపోర్ట్స్, క్వాలిటీ కంట్రోల్ రికార్డులను పరి శీలించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసు కోవాలని కోరారు. అర్హులైన గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని, ఎస్సీ కాలనీ, ఎస్టీ తండాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారి శుద్ధం, వీధి దీపాలు వంటి మౌలిక సదు పాయాలు కల్పించాలని, కెటిపిఎస్, నవభారత్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో స్థానిక గిరిజన యువతకు ఉపాధి, విద్య, వైద్య సదు పాయాలు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొ న్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా పూర్ణచందర్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలు కేవలం ఒక గ్రామానికి సంబంధించి నవి కావని, అవి వారి హక్కులు, భవిష్యత్తుకు సంబంధించిన అంశాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శ కతతో పాటు చట్టబద్ధమైన హక్కులు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజావాణిలో 17 పిటిషన్ల స్వీకరణ

**పాల్వంచ,ఆగస్టు 24,ప్రభాతవార్త**

పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరై ప్రజల నుంచి పిటి షన్లు స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 17 పిటిషన్లు అందాయి. శాఖల వారీగా హౌసింగ్ శాఖకు 10, ఏపీఎం శాఖకు 1, విద్యుత్ శాఖకు 2, రెవెన్యూ శాఖకు 1, ఎంపీఓ శాఖకు 3 పిటిషన్లు అంది నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పి. రాజారావు మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి పిటిషన్‌ను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.

పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించి క్లోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పిటిషన్‌పై బాధ్యతతో స్పందించి, పరిష్కార వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

## కొత్తగూడెంలో రెండు రోజుల సామాజిక చైతన్య నాటకోత్సవాలు

**రుద్రంపూర్ ఆగస్టు 24 ప్రభాతవార్త:**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కొత్త గూడెం గౌతంపూర్ కమ్యూనిటీ హాల్ లో రెండు రోజుల పాటు సామాజిక చైతన్య నాటికోత్సవాలు నిర్వహిం చనున్నారు. ఈ నెల 25న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం, ఆశయాల ఆధారంగా 'సంఘం శరణం గచ్ఛా మి', 26న మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే జీవితాల ఆధారంగా 'సత్యశోధన' నాటకాలను ప్రదర్శించనున్నారు. రెండు రోజులు సాయంత్రం 6:30 గంటలకు ప్రదర్శనలు ప్రారంభమవుతాయని కొత్తగూడెం ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణ తెలిపారు. సామాజిక సంస్కర్తల జీవితాలు, ఆశయాలను ప్రజలకు చేరువ చేసే ఈ నాటక ప్రద ర్శనలకు సింగరేణి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, యువత, కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వీసంశెట్టి వెంకటేశ్వర్లు త్యాగం, సేవలు చిరస్మరణీయం

**అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం: కూనంనేని**

**పాల్వంచ, ఆగస్టు 24 ప్రభాతవార్త:**




అమరజీవి వీసంశెట్టి వెంకటేశ్వర్లు చేసిన త్యా గం, ప్రజలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి అందిం చిన సేవలు చిరస్మ రణీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండలం నాగారంలో సోమవారం వీసంశెట్టి వెంకటేశ్వర్లు 50వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. స్మారక స్తూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించిన కూనంనేని అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. పాల్వంచ, బూర్గంపాడు, ములకలపల్లి ప్రాంతాల్లో భూ స్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా, పేదలు, వ్యవసాయ కూలీల సమస్యలపై వెంకటేశ్వర్లు రాజీలేని పోరాటాలు చేశారని కొనియాడారు. ఎర్రజెండా విస్తరణకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. అమరుల ఆశయా లను ముందుకు తీసుకెళ్లేందుకు కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా సమసమాజ స్థాపన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి అందే వరకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే అమరులకు నిజమైన నివాళి అని కూనంనేని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వీసంశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

**మెచ్చా నాగేశ్వరరావు**

**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 24,ప్రభాతవార్త**

భారత రాష్ట్ర సమితి పార్టీ బలోపేతమే లక్ష్యంమని. నాయకులు కార్య కర్తలుకు అండగా నిలుస్తానని.బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియో జకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు.అన్నపురెడ్డిపల్లి మండ లంలో మెచ్చా నాగేశ్వరరావు సోమవారం పర్యటించారు.మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలుతో సమావేశమై మండలంలోని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా... వ్యక్తిగత ప్రయోజనాలకు పోటీపడకుండా... ప్రజా సమస్యలే ప్రధాన అజెండగా పనిచెయ్యాలన్నారు. కష్టపడే ప్రతి బిఆర్ఎస్ సైనికుడిని పార్టీ తప్పక గుర్తిస్తుందని హితవుపలికారు.పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా నాయకులు కార్యకర్తలు గ్రామస్థాయిలో పార్టీ దృడపటిష్టంకు ఐకమత్యంతో పని చెయ్యాలని కోరారు. తెలంగాణలో వందరోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలు చేస్తామనే...హామీతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం. వెయ్యిరోజులు కావస్తున్న... హామీలను అమలు చెయ్యట్లేదని.మెచ్చా ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ వెయ్యిరోజుల దగాపై బాకీ కార్డులతో సెప్టెంబర్ 2 నుంచి వారం రోజులపాటు గ్రామాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు నాయకులు కార్యకర్తలు వివరించాలన్నారు. పార్టీ శ్రేణులందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడమే ప్రధానధ్యేయంమని. మెచ్చా నాగేశ్వరరావు స్పష్టం చేశారు.మర్రిగూడెం గ్రామంలోని వీరబోయిన వెంకటేశ్వర్లును కలిసి యోగక్షేమాలను తెలుసుకున్నారు.

# సీతారామ ప్రాజెక్టు రైతులకు సవరించిన పరిహారం చెల్లించాలి

ఏన్కూరు,ఆగస్టు 24, ప్రభాత వార్త :సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని..పక్క గ్రామాల రైతులతో సమానంగా సవరించిన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని ఖమ్మం జిల్లా..ఏన్కూరు మండల పరిధి లో ని సూర్యతండా పంచాయతీ పరిధిలోని బురద రాఘవాపురం రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం మండల కేంద్రమైన ఏన్కూరులోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మండల తహశీల్దార్ శేషగిరిరావు కి ప్రభావిత రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.కథనం ప్రకారం వివరాల్లోకి వెళ్తే :సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు 2020లో తమ వ్యవసాయ భూములను భూసేకరణకు ప్రతిపాదించారని రైతులు తెలిపారు.అప్పటి మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం నిర్ణయించి..రికార్డుల్లో భూములను సాగునీటి శాఖకు బదిలీ చేసినప్పటికీ..ఇప్పటి వరకు తమకు ఎలాంటి పరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పరి హారం చెల్లింపుల్లో జాప్యం జరగడంతో.. జిల్లా యంత్రాంగం గుర్తించి..



సాగునీటి శాఖకు బదిలీ చేసిన భూములను తిరిగి అసలు రైతుల పేర్లకే పునరుద్ధరించి రెవెన్యూ రికార్డులను కూడా యథాస్థితికి తీసుకువచ్చిందని పేర్కొన్నా రు..భూముల భౌతిక స్వాధీనం ఎప్పుడూ ప్రభుత్వానికి అప్పగించబడలేదని..నేటికీ ఆ భూములు తమ ఆధీనం లోనే ఉండి సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని తెలిపారు.పరిహారం చెల్లించకపోవడం.. స్వాధీనం జరగకపోవడ ముతో గతంలో జారీ చేసిన అవార్డు( ఆర్.సి.నెంబర్. సీ /72/2020..తేదీ 17/02/2021) ఆచరణలో అమలు కా లేదని స్పష్టం చేశారు.వివక్ష చూపిస్తున్నారంటూ ఆవేదన :ఇటీవల ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను సవరించిందని.. ఇదే ప్రాజెక్టు కింద ఉన్న పక్క గ్రామాల రైతుల కు సవరించిన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం మంజూరు చేశారని రైతులు తెలిపారు.కానీ తమకు మాత్రం 2 020 నాటి పాత పరిహారం రేట్లతోనే భూములు అప్పగించాలని కోరడం అన్యాయమని..ఇది సమానత్వ సూత్రాల కు విరుద్ధమని మండిపడ్డారు.సవరించిన పరిహారం ఇస్తేనే భూములు ఇస్తాం :వ్యవసాయమే తమ కుటుంబాలకు ఏకైక జీవనాధారమని..పాత రేట్లతో భూములను ప్రభుత్వానికి అప్పగించడా నికి సిద్ధంగా లేమని రైతులు తేల్చి చెప్పారు.అయితే పక్క గ్రామాల రైతులకు అమలు చేసిన విధంగానే ప్రస్తుతం మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని మా పరిహారాన్ని సవరించి చెల్లించినట్లయితే..ప్రభుత్వానికి పూర్తిగా సహకరించి మా భూములను అప్పగిస్తామని స్పష్టం చేశారు.తమ వినతిని సానుభూతితో పరిశీలించి..తమకు తె లియకుండా భూములను ఎటువంటి బదిలీలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని..న్యాయ బద్ధమైన పరి హారం అందేలా చూ డాలని మండల తహశీల్దార్ శేషగిరిరావును బురద రాఘవాపురం ప్రభావిత రైతులు కోరారు.

# సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.25 లక్షల పరిహారం అందించాలి

కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త : సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లో భాగంగా కామేపల్లి మండలం లో భూ సేకరణ పరిహారం అవార్డు 2019 లో ఎకరాకు రూ.10.5 లక్షల ప్రభుత్వం ప్రకటించి నేటికి రైతులకు అందించలే దు.రైతు బంధు, రైతు భరోసా నిధులు కుడా రైతులకు ఇవ్వకుండా ప్రభుత్వం నిలుపుదల చేసింది.ప్రస్తుతం రైతులు భూమి ప్రభుత్వం గత అవార్డు ప్రకారం ఎకరాకు పది లక్షల ఏభై వేల రూపాయలు పరిహారం ఇచ్చి భూమి స్వాధీనం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఎకరాకు ఇరవై ఐదు లక్షల రూపాయల అందించాలి అని రైతులు సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.





అనంతరం కలెక్టర్ దివాకర్ టీఎస్,అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.దీంతో స్పందించి చిన కలెక్టర్, అదనపు కలెక్టర్ భూ నిర్వాసితులకు చట్టబద్దమైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని,భూముల్లో ఉన్న బోర్లు,బావులు,చెట్లు రి సర్వే చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూ నిర్వాసితుల సంఘం నాయకులు దుగ్గి కృష్ణ, వజ్జా రామారావు, ప్రతాప నేని వెంకటేశ్వరరావు, నిర్వాసిత రైతులు సింగం వెంకన్న, రమేష్, నామ రాం రెడ్డి, నల్లమోతు శ్రీనివాసరా వు,హరిబ్బ,వెంకటనర్స మ్మ, పోలెబోయిన లక్ష్మి తోపాటు నిర్వాసిత రైతులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు బోనస్ కోసం ఈ నెల 30 లోగా ఆన్లైన్ చేసుకోవాలి

కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త: కామేపల్లి మండలం లో వరి పంట వేసిన రైతులు బోనస్ కోసం ఆన్లైన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం కోరారు. రైతులు ప్రభుత్వం చెప్పిన వరి రకాలు 1. బిపిటి 5204 2. ఆర్ఎన్ఆర్ 15048 3.హెచ్ఎంటి సోనా 4.వరంగల్ 44(సిద్ది ) 5.కేఎన్ఎమ్ 1638 6.కేఎన్ఎమ్ 7715 7.జై శ్రీరామ్ రకాలు రైతులుఎవరి విత్తన దుకాణంలో కొనుగోలు చేశారో ఆ విత్తన షాప్ దగ్గరకు వెళ్లి మీరు కొన్న రసీదు చూపి వారితో ఆన్లైన్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆన్లైన్ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ఇచ్చే బోనస్ వర్తిస్తుందని తెలిపారు. కొందరు రైతులు వారి సొంత వద్ద నే వేసుకొనే వారు ఇతర రైతుల వద్ద కొనుగోలు చేసిన వారు బయట జిల్లాలో కొనుకున్న వారు కె.వి.కె ల వద్ద కొనుకున్న వారు విత్తన షాప్ లవద్ద కాకుండా మరి ఇంకా ఎక్కడ ఎక్కడైనా కొనుగోలు చేసిన రైతులు బిల్ లేకుండా ఉంటే 7 రకాలు వేసిన వారు మాత్రమే సెల్ఫ్ డిక్లరేషన్ 100 రూపాయల బాండ్ పేపర్ మీద రాసి, రైతుల పాసుబుక్, ఆధార్ కార్డు జత పరిచి ఆయా ప్రాంతాల ఏ ఈ ఓ లకు ఇవ్వాలని వారు ఆన్లైన్ చేస్తారని తెలిపారు.కామేపల్లి మండలం లో 7 రకాలు పంట వేసిన రైతులు ఈ నెల 30 తారీకు వరకు గడువు ఉందని వెల్లడిం చారు.ఆన్లైన్ చేసుకొని ప్రభుత్వం అందించే బోనస్ ను పొందాలని ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు.

# సిరిపురం మేజర్ కింద 11 వేల ఎకరాల పంట భూమి ఎడారి

**జాలిముడి ప్రాజెక్టుకు నీళ్ళ తరలిండానికి భట్టి కుట్ర**

**ఈ నెలాఖరు నాటికి సిరిపురం మేజర్ కు నీరు విడుదల చేయకుంటే సి ఈ కార్యాలయం ముట్టడిస్తాం**

**సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది కేసీఆర్ : మాజీ ఎమ్మెల్యే సండ్ర**

తల్లాడ ఆగస్టు 24 ప్రభాతవార్త జాలిముడి ప్రాజెక్టుకి నీళ్ల ఇవ్వడం కోసం 11 వేలఎకరాలు సాగయ్యే సిరిపురం మేజర్ కింద భూములకు నీరు రాకుండా డిప్యూటీ సీఎం భట్టి



విక్రమార్క ద్రోహానికి పాల్పడ్డాడని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు సోమవారం అన్నారుగూడెంలో నిర్మాణంలో ఉన్న కాలువలను వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పరిశీలించిన అనం తరం అంకమ్మ ఆలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని గత ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకి పదివేల కోట్లు కేటాయించి రూపకల్పన చేసి పనులు కూడా వేగవంతంగా చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలలు కావస్తు దగా లింకు కాలువలకు 60 కోట్లు ఖర్చు చేసి తామే ప్రాజెక్టు నిర్మాణాలు పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఏద్దేవా చేశారు నియోజకవర్గంలో పక్క మండలాల భూములకు చెరువులకు గోదారి జలాలు తరలిస్తుండగా తల్లాడ మండలానికి ఎందుకు తరలించరని ప్రశ్నించారు.

## నేరాలు-దారుణాలు

# గంజాయికై పోలీస్ జాకిలంతో తనిఖీలు





టేకులపల్లి, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు సూచన తో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు కనిపెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలంతో టేకులపల్లి మండలం పలు కిరాణా షాపులలో పాన్ షాప్ లలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ ఎస్సై కే తిరుపతి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు గంజాయి మత్తు పదార్థాలు ఎవరైనా యువకులు సేవిస్తే తమకు తెలియపరచాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని గంజాయి వంటి మత్తు పదార్థాలను త్రాగిన అమ్మిన చర్యలు చట్టరీతే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వనమోత్సవాన్ని విజయవంతం చేయండి

వైరా టౌన్ ఆగస్టు 24 (ప్రభాతవార్త) మండలంలో అన్ని గ్రామపంచాయతీలో నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం మంగళవారం వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించవలసిందిగా ఆదేశించినారు. కావున ఇట్టి వన మహోత్సవ కార్యక్రమమునకు సర్పంచ్లు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి మరియు మండల స్థాయి అధికారులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ యొక్క వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని. విజయవంతం చేయగలరని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ మంచు శ్రీనివాసరావు తెలియజేసినారు.

# గ్రామ పంచాయతీ వర్కర్లు భారీగా తరలి రండి



కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త: ప్రభుత్వం గ్రామ పంచాయ తీ వర్కర్ల న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను కోరారు. ఈ మేరకు సోమవా రం ఎంపీడీవో ధరావత్ సోం లాల్, ఎం పి ఒ వివిఎస్ శాస్త్రికి లి ఖితపూర్వకంగా గ్రామ పంచాయతీ వర్కర్లు విన్నవించారు.అనంతరం వారు మాట్లాడుతూ కలెక్టర్ ముట్టడి కార్యక్రమానికి గ్రామపంచాయతీ వర్కర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి నరాటి నాగేశ్వరరావు,ఉపేందర్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన యువతి ఆచూకీ లభ్యం

కారేపల్లి: ఆగస్టు 24 ప్రభాతవార్త మూడు నెలల క్రితం నమోదైన మిస్సింగ్ కేసులో కారేపల్లి పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి ఎట్టకేలకు యువతిని గుర్తించి సోమవారం తల్లిదండ్రులకు అప్పగించారు. పెళ్లి చేసుకుంటానని యువతిని మోసం చేసిన హైదరాబాదుకు చెందిన రుకుమ్ అనే యువకుడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. కారేపల్లి ఎస్ఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని బల్లునగర్ తండాకు చెందిన ఒ యువతి అదృశ్యం పై గత మే నెలలో యువతి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. యువతి ఫోన్ లేకుండా వెళ్లడంతో ట్రేస్ చేయడం ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో కారేపల్లి ఎస్ఐ గోపి టెక్నాలజీని ఉపయోగించి యువతి ఆచూకీని గుర్తించారు. యువతిని పెళ్లి పేరుతో మోసం చేసిన యువకుడిని అదుపులోకి తీసుకుని, యువతిని తల్లిదండ్రులకు అప్పగించారు.




# సేవలో భద్రాచలం రోటరీకి ప్రత్యేక స్థానం

**40 ఏళ్లుగా సమాజ సేవ..**

**గవర్నర్ ఉదయ్ సుదీర్ బిలానీ ప్రశంసలు**

**భద్రాచలంలో భారీ ప్రాజెక్టుకు ప్రాధాన్యత**

భద్రాచలం, ప్రభాతవార్త:

సమాజ సేవలో భద్రాచలం రోటరీ క్లబ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఉదయ్ సుదీర్ బిలానీ అన్నారు. రోటరీ క్లబ్ అధికారిక పర్యటనలో భాగంగా సోమవారం భద్రాచలంలోని శ్రీ వెంకటేశ్వర హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిస్ట్రిక్ట్ పరిధిలోని 109 రోటరీ క్లబ్లలో భద్రాచలం రోటరీ క్లబ్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. గత 40 ఏళ్లుగా క్లబ్ పూర్వ అధ్యక్షులు, సభ్యులు సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాల



ద్వారా భద్రాచలం ప్రాంతంలో రోటరీ క్లబ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని ప్రశంసించారు. భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రమని, అధికారిక పర్యటనలో భాగంగా ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నట్లు గవర్నర్ తెలిపారు. సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో భద్రాచలం ప్రాంత ప్రజలకు అవసరమైన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. భద్రాచలం రోటరీ క్లబ్ ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా ఈ ప్రాంతంలో ఒక పెద్ద ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి రోటరీ సేవలను మరింత విస్తరించేందుకు క్లబ్ సభ్యులతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ అజీమ్, కార్యదర్శి పి. రాజేష్, కోశాధికారి కొత్త రామకృష్ణ, పూర్వ అధ్యక్షులు యశోద రాంబాబు, మోతుకూరి వీరయ్య, బాబు, కటుకూరి ప్రభాకర్, గుప్త, జకరయ్యతో పాటు ఎం.డి. రఫీ, ముని కేశవ్, గడికొండల నాగేశ్వరరావు, వసంతరావు, దారా బాలాజీ, పి. మహాలక్ష్మి, మధు, వి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాల విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారిఎం. యాదుసింహ రాజు సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. నేటి నుండి ఎంపీపీ ఎస్ గౌతాపురం పాఠశాల మైదానంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో రన్నింగ్, చదరంగం, డ్రాయింగ్, త్రోబాల్, క్యారమ్స్ తదితర విభాగాలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాల విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆయన కోరారు. సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసి, నిర్ణీత సమయానికి గౌతాపురం పాఠశాల మైదానానికి తీసుకురావాలని సూచించారు.

## అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

సారపాక, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామానికి చెందిన కొప్పుల ఇంద్ర అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న కృష్ణసాగర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ భూక్య మోహన్‌రావు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తనవంతు సహాయంగా రూ.3,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భూక్య మోహన్‌రావు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ దివ్య, పిల్లి రవి వర్మ, గుర్రం సురేష్, పిల్లి వీరయ్య, గ్రామపెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఏవి ఎస్ పి జిల్లా అధ్యక్షుడు సోంది మల్లు దొర ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఒక వినతి పత్రాన్ని సమర్పించారు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భూపట్టాలు పలు సర్టిఫికెట్లను జారీ చేస్తున్నారని దుమ్ముగూడెం మండలంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అధికారులు చేస్తున్న పనులపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోఆదివాసి నాయకులు సున్నం వీరభద్రం నక్క సురేష్ సవలం భద్రయ్య వాగే శ్రీధర్ బాబు తుడుం దెబ్బ నాయకులు సవప కోటి ముక్తి రాజు కొడెం వెంకటేష్వర్లు ఆదివాసి పొలిటికల్ రాష్ట్ర నాయకుడు వాసం రామకృష్ణ దొర తదితర నాయకులు పాల్గొన్నారు

## ఫీజుల బకాయిలపై బీజేపీ లడాయి

**15 వేల కోట్ల బకాయిలు ఎప్పుడిస్తారు?**

**40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?**

**బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం: కుంజా ధర్మా**

భద్రాచలం క్రైమ్, ప్రభాత్ వార్త,ఆగస్టు 24:




తెలంగాణలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు చేపట్టిన రెండు రోజుల 'ఫీజుల బకాయి–బీజేపీ లడాయి' దీక్షకు మద్దతుగా భద్రాచలంలో బీజేపీ నాయకులు సంఘీభావ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు దాదాపు రూ.15 వేల కోట్లకు చేరాయని తెలిపారు. గత బకాయిలపై ప్రభుత్వం స్పష్టమైన లెక్కలు వెల్లడించడంతో పాటు, వాటిని ఎప్పటిలోగా చెల్లిస్తుందో గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2026–27 విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వం రూ.2,400 కోట్లు కేటాయించినట్లు ప్రకటించిందని, అయితే గత సంవత్సరాల బకాయిల పరిస్థితిపై స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. బకాయిల కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు."ఫీజు రీయింబర్స్‌మెంట్ దానం కాదు.. పేద విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ బాధ్యత. బకాయిల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు ఆటంకం కలగకూడదు" అని కుంజా ధర్మా అన్నారు. పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా సంతోష్, ములిశెట్టి రామ్మోహన్‌రావు, నిడదవోలు నాగబాబు, ముత్యాల శ్రీనివాస్, చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకట సుబ్బారావు, ములిశెట్టి నిఖిల్, అన్నెం సాయి లక్ష్మణ్, జీవా తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి గిరిజనుడికి సంక్షేమ ఫలాలు

**గిరిజన దర్బార్‌లో అర్జీల వెల్లువ..**

**పరిష్కారానికి అధికారుల ఆదేశాలు**

భద్రాచలం, ఆగస్టు 24(ప్రభాత వార్త):



అర్హులైన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపడతామని ఎస్‌డీసీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఆనంద్‌కుమార్ తెలిపారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను పంపిస్తూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సోలార్ బోర్లు.. పోడు భూములు.. రుణాలపై వినతులు**

గిరిజన దర్బార్‌కు సోలార్ ద్వారా వ్యవసాయ బోరు బావుల ఏర్పాటు, రాజీవ్ యువ వికాసం రుణాలు, పోడు భూముల సమస్యలు, రోడ్లు, విద్యుత్ సౌకర్యం, స్వయం ఉపాధికి ఆర్థిక సాయం, ఎల్‌టీఆర్ భూ సమస్యలు, ఉద్యోగ శిక్షణ, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సహాయం, ఉన్నత విద్యకు ఆర్థిక సాయం తదితర అంశాలపై పెద్ద సంఖ్యలో అర్జీలు వచ్చాయి. పోడు భూములకు పట్టాలు, ఆన్‌లైన్‌లో నమోదు, పంటలకు విద్యుత్‌బోర్లు మంజూరు, రైతుబంధు రుణాలు, కిరాణా, ఫ్యాన్సీ దుకాణాల ఏర్పాటుకు రుణాలు తదితర అంశాలపై కూడా గిరిజనులు వినతులు సమర్పించారు. ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ అధికారిక పనుల నిమిత్తం అందుబాటులో లేకపోవడంతో ఆనంద్‌కుమార్ అధికారుల సమక్షంలో అర్జీలను స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రాంబాబు, ఆర్‌సీవో గురుకులం అరుణకుమారి, ఏడీఎంహెచ్‌వో సైదులు, ఉద్యానవనాధికారి ఉదయ్‌కుమార్, హెచ్‌ఈవో లింగనాయక్, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణతో పాటు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**కొత్తగూడెం ఆగష్టు 24 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ



కార్యాలయం నుంచి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం అవసరమైన ఓటర్లను విచారణకు పిలిపించి, సంబంధిత పత్రాలు, ఆధారాలను పరిశీలించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నోటీసులు జారీ చేసే సమయంలోనే విచారణకు హాజరయ్యే ఓటర్లు సమర్పించాల్సిన అవసరమైన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు ఎలాంటి సందేహాలు లేకుండా ప్రక్రియను వివరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రంగ ప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సర్పంచ్ రెడ్డి సుజాత సమయస్ఫూర్తి

**సర్పంచ్ చొరవ పై లబ్ధిదారుల హర్షం**

**చుంచుపల్లి 24 ఆగస్టు ప్రభాతవార్త**



అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సకాలంలో అందేలా చూడటంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి సుజాత చూపించిన చొరవ, తెలివితేటలు లబ్ధిదారుల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఒంటరి మహిళల పెన్షన్ మంజూరుకు తహశీల్దార్ ధ్రువీకరణ పత్రం (సర్టిఫికెట్) తప్పనిసరి అనే నిబంధన ఉండటంతో, గ్రామ పరిధిలోని పలువురు మహిళలు ఈ పత్రాల సేకరణలో ఇబ్బందులు పడుతున్న విషయం సర్పంచ్ దృష్టికి వచ్చింది. దీనిపై తక్షణమే స్పందించిన మహిళా సర్పంచ్ రెడ్డి సుజాత, అర్హులైన మహిళలకు తహశీల్దార్ కార్యాలయం నుండి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ధ్రువీకరణ పత్రాలు సిద్ధమైన వెంటనే, మహిళలను స్వయంగా చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి తీసుకెళ్లారు. సర్పంచ్ దగ్గరుండి అధికారులకు దరఖాస్తులను అందజేయించడంతో పాటు, కంప్యూటర్ విభాగంలో వారి దరఖాస్తులను ఆన్‌లైన్ చేయించారు. తన గ్రామానికి చెందిన ఒంటరి మహిళలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, తహశీల్దార్ సర్టిఫికెట్ ఇప్పించడమే కాకుండా ప్రజావాణిలో దగ్గరుండి దరఖాస్తు చేయించిన సర్పంచ్ రెడ్డి సుజాత సమయస్ఫూర్తి పట్ల లబ్ధిదారులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. నిరుపేద మహిళల కష్టాలను గుర్తించి అండగా నిలిచిన సర్పంచ్‌కు మహిళలు, గ్రామీణులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణిలో బాధితులకు తక్షణ ఊరట

**దగ్గరుండి ఆన్లైన్ చేయించిన చుంచుపల్లి ఎంపీడీవో**

**చుంచుపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త..**



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు త్వరితగతిన అందాలనే లక్ష్యంతో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల తక్షణ స్పందన బాధితులకు కొండంత అండగా నిలుస్తోంది. వచ్చిన అర్జీలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సుభాషిని తక్షణమే స్పందించి తన జవాబుదారీతనాన్ని చాటుకున్నారు. మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల సమర్థవంతమైన వైఖరి వెలుగుచూసింది. పెనుబల్లి గ్రామ పంచాయతీకి చెందిన దాదాపు ఐదుగురు మహిళలు తమకు ఒంటరి మహిళా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. దరఖాస్తులను స్వీకరించిన ఎంపీడీవో, బాధితుల దీనస్థితి మరియు వారి అర్హతలను పరిశీలించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. వినతులను కేవలం పరిశీలనకు పరిమితం చేయకుండా, సదరు మహిళలను స్వయంగా డిజిటల్ అసిస్టెంట్ / కంప్యూటర్ ఆపరేటర్ వద్దకు తీసుకెళ్లి వారి దరఖాస్తులను దగ్గరుండి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయించారు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, దరఖాస్తు చేసుకున్న కొద్దిసేపటికే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తవ్వడంతో పెనుబల్లికి చెందిన సదరు మహిళలు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీడీవో చూపిన తక్షణ చొరవకు, అధికారుల సేవాతత్పరతకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన అందేలా చూడటమే తమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఎంపీడీవో పేర్కొన్నారు.

## నేడు గ్రామ పంచాయతీల్లో వనమహోత్సవం ఎంపీడీవో తాళ్లూరి రవి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 24:**

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈనెల 25వ తేదీన మంగళవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తాళ్లూరి రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వనమహోత్సవంలో ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని కోరారు. పచ్చని చెట్లు మానవాళికి ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. ముఖ్యంగా భావితరాలకు ఆరోగ్యకరమైన మరియు పచ్చని వాతావరణాన్ని అందించడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ వనమహోత్సవాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించి "ఒక్కొక్కరు ఒక మొక్క, పచ్చని భవిష్యత్తుకు బాట" అనే స్ఫూర్తితో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఆయన కోరారు.

## ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షునిగా బండారు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 24:**

ఆర్యవైశ్య మహాసభ మండల నూతన అధ్యక్షునిగా వెంగన్నపాలెం గ్రామానికి చెందిన బండారు వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉడత వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్యుల సమక్షంలో మండల ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా బండారు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొదుమూరి సతీష్, కోశాధికారిగా శేఖర్, ఉపాధ్యక్షులుగా కంచర్ల శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులుగా మహంకాళి గోపాలకృష్ణ మరో 13 మందిని జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ పెండ్యాల విజయభాస్కర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు వందనపు సత్యనారాయణ, కొదుమూరి కోటేశ్వరరావు, వందనపు కమలాకర్, తొండపు సుబ్బారావు, పెండ్యాల రామ నరసింహారావు, మండల ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కు బిజెపి ఘన స్వాగతం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 24:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా కొత్తగూడెం వెళుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని, ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు రావచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ రాథోడ్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, బిజెపి మండల అధ్యక్షులు భూక్యా రమేష్, సిరిపురపు ప్రసాద్, భూక్యా శ్రీను, రామారావు, ధారావత్ బాలకిషన్, గుగులోతు రాంబాబు, చరణ్, బాబులాల్, రవి, గోపాలరావు, నవీన్, పృథ్వి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం, ఆగష్టు 24 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక అవగాహనను పెంపొందించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను ( సుజాత నగర్, లక్ష్మీదేవిపల్లి, టేకులపల్లి , మణుగూరు, భద్రాచలం, దమ్ముపేట ) మంజూరు చేశారు. ప్రతి కేంద్రంలో "విద్స్ " స్వచ్ఛంద సంస్థ ద్వారా, ముగ్గురు కౌన్సిలర్స్ ను నియమించి, వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. వారు వారికి కేటాయించిన గ్రామాలలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు పొదుపు, పెట్టుబడి, ఆర్థిక క్రమశిక్షణ, బ్యాంక్ లావాదేవీలపై అవగాహన, బ్యాంక్ రుణాలు, సక్రమ రుణ చరిత్ర అవశ్యకత, సైబర్ మోసాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంగా పోస్టర్ ను వేణుగోపాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), విద్యాచందన, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆవిష్కరించారు. ఆర్థిక వ్యవహారాలలో సరైన అవగాహన, అప్రమత్తత చాలా అవసరమని, రిజర్వ్ బ్యాంక్ ఈ దిశగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాలలో జరిగే ఈ ఆర్థిక అవగాహన కార్యక్రమాలకు సహకరించే విధంగా గ్రామ స్థాయి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్థిక శిక్షణ కేంద్రాల కౌన్సిలర్స్ పాల్గొన్నారు.



# ట్రేడ్ లైసెన్స్ ఉంటేనే వ్యాపార కార్యకలాపాలు

## మిర్చి వ్యాపారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులతో ఏఎంసి చైర్మన్

మధిర ఆగస్టు 24 ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ కలిగిన వ్యాపార వర్గాలకు మాత్రమే కార్యకలాపాల నిర్వహించుకునే అవకాశం ఉంటుందని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. సోమవారం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఆయ నమధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కోల్డ్ స్టోరేజీల యజమానులు మిర్చి వ్యాపారులతో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ పరిధిలో మిర్చి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులు కోల్డ్ స్టోరేజ్ యజమానులు తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొందాలని చైర్మన్ సూచించారు. మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా లైసెన్స్ పొందిన అనంతరం మాత్రమే వ్యాపార కార్యకలాపాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మిర్చి వ్యాపారులు కోల్డ్ స్టోరేజ్ యజమానులు మార్కెట్ కమిటీ సూచనలను అంగీకరించి, నిబంధనల ప్రకారం ట్రేడింగ్ లైసెన్సులు తీసుకోవడానికి సమ్మతించారు. మార్కెట్ కమిటీ పరిధిలో వ్యాపార కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో కోల్డ్ స్టోరేజ్ తనిఖీ బృందం టీమ్ లీడర్ జె. నరేందర్ , తనిఖీ బృందం సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, మిర్చి వ్యాపారులు మరియు కోల్డ్ స్టోరేజ్ యజమానులు పాల్గొన్నారు.

## సర్ తప్పుల సవరణ కోసం రెండు వేల మందికి నోటీసులు



నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

సర్ లో తప్పుల సవరణ కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు బీఎల్వో లతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ మండలం లోని వివిధ గ్రామలలో 2 వేల ఓట్ల మ్యాపింగ్ కానట్లు గుర్తించామన్నారు. ఇక ముసాయిదా పాత జాబితా లో చిన్న వ్యత్యాసాలు ఉన్నా సవరించేందుకు 2 వేల మంది కి నోటీసులు జారీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇంటి పేర్లు తప్పులు, అక్షర దోషాలు, పేర్లు తప్పులు చిన్న పాటి తప్పులు ఉంటే నోటీసులు ఇచ్చి, బీఎల్వో లకు ఆధారాలు చూపితే సరిదిద్దే అవకాశం ఉందన్నారు. ఆగస్టు 31 లోపు ఆయా బీఎల్వో ల వద్ద తప్పులు సరిదిద్దేందుకు ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటింటికి తిరిగి నోటీసులు అందించాలన్నారు. ఆ సమయంలో తప్పకుండా ఫోటో దిగి యాప్ లో ఆప్ లోడ్ చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, బీఎల్వో లు పాల్గొన్నారు.

## సుబ్లేడు ఆసుపత్రిలో వెంటనే వైద్యులను నియమించాలి

తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగస్టు 24



. మండలంలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేక ప్రజలు నా నా ఇబ్బందులు పడుతున్నారు జిల్లా వైద్యాధికారి దృష్టి సారించి అవసరమైన వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మండలంలోని పలు గ్రామాల్లో విషజ్వరాలు, గర్భిణీ లు చిన్న పిల్లలు, ఇతర అనారోగ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుబ్లేడు ఆసుపత్రిలో సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం సుమారు రోజులో దాదాపు 100 మంది రోగులు వస్తున్నా అక్కడ వైదులు లేకపోవటం తో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సుబ్లేడు ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, పరీక్షా పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. విషజ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు మరియు మందులు అందించాలని ఆయన కోరారు. ప్రజల ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గొర్రెపాటి రమేష్ హెచ్చరించారు.

## కనుమరుగవుతున్న మహమ్మదాపురం గుట్టలు అసైన్మెంట్ భూముల నుంచి అనుమతులు లేకుండా జేసీబీలతో తవ్వకాలు



తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగస్టు 24.

మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి సమీపంలో ఉన్న గుట్టలు రేపటి తరానికి కనుమరుగై పోతున్నాయని స్థానికులు వాపోతున్నారు ఆ గుట్టలు అసైన్మెంట్ భూములు అట్టి భూముల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆ గుట్టల్లోనుండి ప్రైవేట్ గుత్తేదారులు అధికార పార్టీ అండదండలతో మట్టిని ఇష్టానుసారంగా తవ్వి తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. జేసీబీలతో మట్టిని తవ్వి, మరిపెడ బంగ్లా ప్రాంతానికి తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి తవ్వకాలు, తరలింపులు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్, మరిపెడ బంగ్లా తహసీల్దార్, ఇరిగేషన్, మైనింగ్ శాఖల అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. గుట్టల పరిసరాల్లో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయా? అసైన్మెంట్ భూముల నుంచి మట్టి తరలించేందుకు అధికారిక అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎంత మేరకు, ఏ ప్రాంతం నుంచి మట్టి తరలించేందుకు అనుమతి ఇచ్చారు? అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాపాడాల్సిన అధికారులే మట్టి తరలింపును ఎందుకు అడ్డుకోవడం లేదని అంటూ మరిపెడ బంగ్లా, తిరుమలాయపాలెం మండలాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రేపటి తరాలకు ఈ గుట్టలు గవర్నమెంట్ భూములు ఉపయోగపడేలా అధికారులు కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న నిందితుడిపై పీడీ యాక్ట్ : పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.

పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న మీర్జా జిలానీ బేగ్ (48) సం,,పై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన మీర్జా జిలానీ బేగ్ (48) రేషన్ డీలర్లు, వారి ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడిపై తల్లాడ పోలీస్ స్టేషన్లలో పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలుసంబంధించి మొత్తం నాలుగు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత (తీవిళీ), ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ (నిదితి), తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు సంబంధించిన వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.




## జూనియర్ సివిల్ జడ్జ్‌కు బార్ ఘన సన్మానం.



.మధిర ఆగస్టు 24 ప్రభాతవార్త

బదిలీపై వెళ్తున్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి ని ష్క పాత్రుడు ను బార్ సోమవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికింది. బార్ అధ్యక్షుడు చావలి రామరాజు ఆధ్వర్యంలో న్యాయవాదులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల న్యాయవాదులు కోర్టు సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. మధిర లో విధులు నిర్వహించిన క్రమంలో బాధ్యత యుతమైనపాత్ర నిర్వహించి మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఏపీపి జన్ను భద్రయ్య,సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు , వాసంశెట్టి కోటేశ్వరరావు,చింతల గోపాల్,కట్టా పూర్ణ చంద్రరావు,పుల్లారావు,నెల్లూరి రవి,అబ్రహం,జ్ఞానేష్, గంధం శ్రీనివాస్, సునీత, మాధురి, సంధ్య వెంకట్రావు,సతీష్, రమేష్ తదితర న్యాయవాదులు, మూడు కోర్టుల కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసు సిబ్బంది న్యాయవాదుల గుమస్తాలు కలిసి సత్కరించి, వారి పదోన్నతికి శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి



నేలకొండపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బిజెపి శ్రేణులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రచారం నిర్వహించాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. సోమవారం చెరువుమాదారం గ్రామం నందు బిజెపి గ్రామ శాఖ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథి పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజెపి శ్రేణులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, బిజెపి పార్టీ అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, బిజెపి నాయకులు కొండా హర్ష వర్ధన్, గెల్లా చక్రపాణి, ఏపూరి సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తాం

కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

ప్రజావాణిలో ప్రజలు చేసే ఫిర్యాదులను సాధ్య మైనంత వరకు సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎంపీడీవో ధరావత్ సోంలాల్, తాసిల్దార్ కె వి శ్రీనివాసరా వు,ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంత ఉపయోగపడుతుంది అన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరగనున్న ప్రజావాణి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో బి.తారా దేవి, ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు,మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.నా గులు,మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ ధరావత్ బాలాజీ, మిషన్ భగీరథ ఇంట్రా వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు,ఏపీఎం ఎం. వెంకటరామారావు,ఏపీవో అద్దంకి శ్రీరాణి,డాక్టర్ శ్రీదేవి, పి ఆర్ ఏ ఈ వి. కేశవరావు,గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మి, సూపరిండెంట్ నరేందర్, సీనియర్ అసిస్టెంట్ పాపారావు పాల్గొన్నారు.

# అగ్ని సాక్షిగా.. రామయ్య పవిత్రోత్సవం!

**వేదమంత్రాలతో మార్మోగిన రామాలయం..**

**వైభవంగా అగ్ని ప్రతిష్ట!భక్తి పారవశ్యంలో భద్రాద్రి..**

**పవిత్రోత్సవాల్లో అగ్ని ప్రతిష్ట ఘనం!**



భద్రాచలం కల్చరర్, ప్రభాతవార్త:

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పవిత్రోత్సవాల్లో భాగంగా సోమవారం అగ్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు, పండితులు వైభవంగా నిర్వహించారు. శాస్త్రోక్త విధానంలో ప్రత్యేక పూజలు, క్రతువులను చేపట్టి అగ్నిదేవుడిని ఆవాహన చేశారు. వేద మంత్రాల నడుమ.. మంగళవాయిద్యాల హోరు వేద పండితుల వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ అగ్ని ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తి పారవశ్యంతో సాగింది. పవిత్రోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి సన్నిధిలో జరిగే ఈ పవిత్ర క్రతువులను భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షి ంచారు. స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు పవిత్రోత్సవాల సందర్భంగా భద్రాచలం రామాల యానికి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అగ్ని ప్రతిష్టను వీక్షించి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆలయ పరిసరాల్లో భక్తిమయ వాతావరణం నెలకొంది. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లుపవిత్రోత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

# డ్రగ్స్‌కు దూరంగా.. భవిష్యత్తు బంగారంగా యువత మేలుకో..

**మత్తు పదార్థాలకు బానిస కావొద్దుడ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం : డీఎస్పీ అరుణ్‌కుమార్ హెచ్చరిక**





భద్రాచలం, ఆగస్టు 24(ప్రభాతవార్త)

చేతిలో పుస్తకం ఉండాల్సిన వయసులో.. మత్తు పదార్థాల మాయలో చిక్కుకుంటే భవిష్యత్తే చీకటిమయమవుతుంది. సరదాగా మొదలయ్యే అలవాటు క్రమంగా వ్యసనంగా మారి విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, కుటుంబం.. ఇలా జీవితంలోని ప్రతి కోణాన్నీ ఛిద్రం చేస్తుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించి యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. భద్రాచలం జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డీఎస్పీ అరుణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్నేహితుల ఒత్తిడి, సరదా పేరుతో డ్రగ్స్ మొదలుపెట్టి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యంతోపాటు చదువు, ఉద్యోగం, కుటుంబ సంబంధాలు, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరి ంచారు. విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, మత్తు పదార్థాల విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. యువతే దేశానికి బలం4వ వార్డు మెంబర్, ఎస్ఎఫ్ఐ పట్టణ ఇంచార్జ్ బండారు శరత్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో చదువే అత్యంత కీలకమని అన్నారు. తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. యువత దేశానికి ప్రధాన శక్తి అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసైతే సమాజం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణను కేవలం పోలీసుల బాధ్యతగా చూడకుండా ప్రభు త్వం, విద్యాశాఖ, పోలీసు శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు సమష్టిగా కదలాలని కోరారు. విద్యాసంస్థలపై ప్రత్యేక నిఘాఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని, డ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు తాము డ్రగ్స్‌కు దూరంగా ఉండటంతోపాటు తోటి విద్యార్థులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, కళాశాలలు, హాస్టళ్లు, యువత ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం వైద్యరంగంలో..

# నవశకం

**50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభానికి సిద్ధం**

**మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**రూ.23.75 కోట్లతో అత్యాధునిక భవనాలు, సదుపాయాల కల్పన**

**కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యం**

**తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారికి అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు**

**హైదరాబాద్‌కు తరలింపు అవసరం తగ్గే అవకాశం**

**మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సాకారమైన కీలక ప్రాజెక్టు**





ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజారోగ్య చరిత్రలో మరో కీలక అధ్యాయానికి నాంది పలికేందుకు ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిద్ధమైంది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రి గడప తొక్కే రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన అత్యాధునిక 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు. తీవ్రమైన అనారోగ్యంతో, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకునే రోగులకు సత్వరమే అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ఈ సదుపాయం ఎంతో దోహదపడునుంది. ఇది కేవలం ఒక భవన ప్రారంభోత్సవం కాదు... ఖమ్మం జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం వేసిన మరో దృఢమైన అడుగుగా వైద్య వర్గాలు అభివర్ణిస్తున్నాయి. సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష ్యంగా మంత్రి తుమ్మల వేసిన అడుగులు కృషి నేడు ఫలించింది.

### రూ.23.75 కోట్లతో రూపుదిద్దుకున్న అధునాతన నిర్మాణం...

ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.23.75 కోట్ల భారీ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. 2023 జూన్ 7న జారీ అయిన జీవో ఆర్‌టీ నంబర్ 311 ద్వారా ఈ అనుమతులు లభించడంతో నిర్మాణ పనులకు వేగం పెరిగింది. రూ.12.66 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ ప్రక్రియ చేపట్టగా, 2.79 శాతం తక్కువ ధరకే కాంట్రాక్టు ఖరారు కావడం విశేషం. ఇప్పటివరకు నిర్మాణానికి సుమారు రూ.15.27 కోట్లు వెచ్చించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

### వైద్య పరికరాలకు రూ.8.48 కోట్లు కేటాయింపు..

మంజూరైన మొత్తం నిధుల్లో నిర్మా ణ వ్యయం పోను మిగిలిన రూ.8.48 కోట్లను అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పుకు వినియోగిం చనున్నారు. దీనితో కేవలం భవనం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాం కేతిక సదు పా యాలు కూడా అ ందు బా టులో కి రానున్నాయి. ఫలితంగా క్రిటికల్ కేర్ చికి త్సలో నాణ్యత మరింత మెరుగుపడనుంది.

### నాలుగంతస్తుల్లో సమగ్ర వైద్య సదుపాయాలు..

నాలుగు అంతస్తుల్లో విశాలంగా నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ బ్లాక్‌లో రోగుల అవసరాలకు అనగుణంగా వివిధ విభాగాలను ఏర్పాటు చేశారు. రెండు ఐసీయూ విభాగాల్లో 20 పడకల చొప్పున 40 పడకలు 20 పడకల జనరల్ వార్డు 5 పడకల డయాలసిస్ వార్డుగుండెపోటు, రోడ్డు ప్రమాదాలు, తీవ్ర శ్వాసకోశ సమస్యలు, మూత్ర ్పిండాల వైఫల్యం తదితర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు అవసరమైన క్రిటికల్ కేర్ సేవలను ఒకే చోట అందించే అవకాశం ఏర్పడనుంది.

### హైదరాబాద్‌కు తరలింపు అవసరం తగ్గే అవకాశం..

ఇప్పటివరకు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులను మెరుగైన క్రిటికల్ కేర్ కోసం హైదరాబాద్ వంటి నగరాలకు తరలించాల్సిన పరిస్థితి ఉండేది. ఈ క్రమంలో ప్రయాణ సమయం కీలకంగా మారేది. తాజాగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనే అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి రానుండటంతో అత్యవసర సమయంలో విలువైన సమయం ఆదా కావడంతో పాటు రోగుల ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఖమ్మం జిల్లావాసులతో పాటు చుట్టుపక్కల మండలాలు, పొరుగు జిల్లాల ప్రజలు కూడా ఈ సదుపాయం ద్వారా ప్రయోజనం పొందనున్నారు.

### ప్రభుత్వ వైద్యానికి మరింత బలం..

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందులో భాగంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ అందుబాటులోకి రానుండటం జిల్లా వైద్య రంగానికి ఒక కీలక ముందడుగుగా నిలవనుంది.

### నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభం..

సుదీర్ఘ నిర్మాణ ప్రక్రియను పూర్తి చేసుకున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభోత్స వానికి సిద్ధమైంది. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా నేడు లాంఛనంగా ప్రారంభం కానున్న ఈ అత్యాధునిక వైద్య సదుపాయం ఖమ్మం ప్రభుత్వ వైద్య సేవల చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించనుంది.

# వన మహోత్సవ లక్ష్యాలు పూర్తి చేయాలి

**రేపు జిల్లావ్యాప్తంగా భారీగా సామూహిక మొక్కలు నాటాలి**

**మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**





కొత్తగూడెం, ఆగష్టు 24 ప్రభాతవార్త

వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం వన మహోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటివరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. రేపు అన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో అనుకూల వాతావరణాన్ని సద్వినియోగం చేసుకొని విస్తృతంగా మొక్కలు నాటాలని తెలిపారు. మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసి, మనుగడను పర్యవేక్షించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలు నాటాలని సూచించారు. నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటడంతో పాటు అవసరమైన మొక్కలను సకాలంలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీ భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని అన్నారు. దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. వన మహోత్సవానికి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. వన మహోత్సవంలో అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి, జిల్లాకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఏ రవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి





**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**నోటీసులు జారీ చేసే సమయంలోనే అవసరమైన పత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలి**

**ఎస్ఐఆర్‌పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు కలిపి సుమారు 1.75 లక్షల నోటీసులు జారీ చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే 75 వేల నోటీసులు జనరేట్ చేసినట్లు వివరించారు. అనామలీస్ క్రింద సుమారు 80 వేల మంది ఓటర్ల పేర్లలో వ్యత్యాసాలు ఉన్నట్లు తెలిపారు. అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసి, అవసరమైన ఓటర్లను విచారణకు పిలిచేలా పకడ్బంది ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. నోటీసులు జారీ చేసే సమయంలోనే సంబంధిత ఓటర్లు విచారణకు హాజరయ్యే సమయంలో సమర్పించాల్సిన అవసరమైన పత్రాలు, ఆధారాలపై అవగాహన కల్పిస్తున్నామని, ఎస్ఐఆర్ ప్రక్రియపై మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిం చినట్లు కలెక్టర్ తెలిపారు. వీడియో సమావేశం అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని, నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని తెలిపారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని, విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, డీటీ అన్సారీ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి



గ్రేవ్, ప్రాపర్టీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎస్పీ రోహిత్‌రాజ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి సత్వర పరిష్కారం చూపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ ఎస్పీకి ఘన స్వాగతం పలకగా, స్టేషన్ సిబ్బంది నుంచి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వివిధ సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలకు పరిష్కారం చూపేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లో నమోదైన యూఐ, గ్రేవ్, ప్రాపర్టీ కేసుల వివరాలను ఎస్పీ సమీక్షి ంచారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ప్రతి కేసును నాణ్యతతో దర్యాప్తు చేసి సత్వర పరిష్కారం చూపాలనిఆదేశించారు. ముఖ్యంగా ప్రాపర్టీ, దొంగతనం కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తిని రికవరీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఎస్పీ, సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ సాక్ష ్య, నాట్‌గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సైలు మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐ రామ్మూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

.పినపాక, ప్రబాద వార్త, ఆగస్టు 23.

తప్పుడు కేసులకు భయపడేది లేదని,ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాంతారావు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం ఏడోళ్ల బయ్యారం నుంచి నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ తనకు ఎటువంటి సంబంధం లేని తప్పుడు కేసులలో ఇరికించి పైశాచిక ఆనందం కాంగ్రెస్ నాయకులు పొందారని అన్నారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా చివరకు న్యాయం గెలిచిందని ఆయన అన్నారు. వేగ కాంతారావు ఎప్పటికీ తప్పు చేయడని అన్నారు.తనను తమ నాయకులను తప్పుడు



కేసులలో ఇరికించి బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి లబ్ధి పొందాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన ఆరోపించారు.తనపై పెట్టిన కేసును ఛాలెంజ్ చేసి మరి బయటకు వచ్చింది తాను ఒక్కడే అని అన్నారు. తనను ఒక్కరోజైనా చలో పెట్టించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నించారని ఆరోపించారు.2028 2029 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు లేకుండా పోతుందని ఆయన అన్నారు.కార్యకర్తలు సహనం పాటించి రెండు సంవత్సరాలు ఓపిగ్గా ఉండాలని తాను జనవరి నుంచి పూర్తిస్థాయిలో పార్టీ గెలుపుకి కృషి చేస్తానని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తనని తన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను బెదిరించిన కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తనను గుడ్డలు తీసి కొడతా అన్న రేవంత్ రెడ్డిని నాలుగు కోట్ల మంది ప్రజలు గుడ్డలూడదీసి కొట్టే రోజు వస్తుందన్నారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్లో రేవంత్ సభ పెడితే ఎంత మంది వచ్చారో అందరికి తెలుసన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## రేషన్ షాప్ కేటాయించాలి.

పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 23.



మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం గ్రామానికి రేషన్ షాప్ సదుపాయం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సాగబోయిన నాగకుమారి,ఉప సర్పంచ్ సానికొమ్మ శ్రీనివాసరెడ్డి తహసీల్దార్ శ్రీనివాస రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రేషన్ షాప్ లేకపోవడంతో ప్రజలు, వృద్ధులు నిత్యావసర రేషన్ సరుకుల కోసం ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు రేషన్ సరుకులు పొందేందుకు దూర ప్రాంతాలకు వెళ్లడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు,గ్రామంలో అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులు అధిక సంఖ్యలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం పాత రెడ్డిపాలెంకు రేషన్ షాప్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం,సంబంధిత అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని సర్పంచ్, ఉప సర్పంచ్ కోరారు.

## ఎట్టకేలకు ఏఈఓ పోస్ట్ మంజూరు

తల్లాడ ఆగస్టు 24; ప్రభాతవార్త



ఎట్టకేలకు రెండు నెలల నుండి ఖాళీగా ఉన్న అన్నారుగూడెం ఏఈఓ పోస్టును జిల్లా కలెక్టర్ భర్తీ చేశారు ఈ మేరకు మధిర మండలం నుండి రవికుమార్ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు తాను అన్నారుగూడెంలో ఏఈఓ పోస్టు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని ఏ ఈ ఓ పోస్ట్ భర్తీ చేశారని బిజెపి నాయకుడు ఆపద వెంకట రామారావు ఈ మేరకు జిల్లా కలెక్టర్కు అభినందనలు తెలిపారు

## మణుగూరు లో హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24:



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం గాంధీ బొమ్మ సెంటర్ లోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో స్కూల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్ పీవీ వ్యాక్సిన్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ.. టీనేజ్ బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా పూర్తి రక్షణ లభిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు.ఈ హెల్త్ క్యాంప్లో హెల్త్ సూపర్వైజర్లు సత్తెమ్మ, స్వరూప రాణి, రాంప్రసాద్, ప్రభావతి, కృష్ణవేణిలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో సముదాయ పోలీసింగ్‌పై అవగాహన.



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 24:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సముదాయ పోలీసింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై భూక్యా శాంతి మాట్లాడుతూ విద్యార్థినులు వేధింపులు, ఈవ్‌టీజింగ్ వంటి సమస్యలు ఎదురైతే భయపడకుండా పోలీస్ లను,షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు.గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చెడు స్నేహాలకు లోనుకాకుండా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్ వీర్రాజు మాట్లాడుతూ చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భద్రత,సామాజిక బాధ్యత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసులు,అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మారేళ్లపాడు పనులను పరిశీలించిన పాయం



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 24:

అశ్వాపురం మండలంలోని సీతారామ ప్రాజెక్ట్ మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పనుల పురోగతిపై సమీక్షించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సీతారామ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల అధ్యక్షులు ఒరుగంటి రమేష్ బాబు, జిల్లా ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు,సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్యం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వమే నిర్వహించాలి

### ఉచిత పథకాలకు తాము వ్యతిరేకం

### స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో పార్టీ ఏర్పాటు

### మోటివేట్ స్పీకర్ షఫీ ఉల్లా



తల్లాడ ఆగస్టు 24 ప్రభాతవార్త

స్వాతంత్ర పోరాటంలో స్వరాజ్యంగా మార్చి ఏ విధంగా పోరాటం నిర్వహించారో అదే స్ఫూర్తితో ఎన్నికల్లో సత్తా చాటడం కోసం ముందుకు వస్తున్నట్లు మోటివేట్ స్పీకర్ షేక్ షఫీ ఉల్లా వెల్లడించారు. 2028 లో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుల్లో మార్పు తీసుకురావడం కోసం ఇప్పటి వరకు మోటివేటర్ స్పీకర్గా ఉన్న తాను ఏకం భారత్ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు షఫీ ఉల్లా వెల్లడించారు, త్వరలో ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఇప్పటినుండి ప్రజల్ని చైతన్యవంతులు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నానని తెలిపారు ప్రజాస్వామ్య దేశంలో విద్య వైద్యం సాధారణ ప్రజలతో పాటు ధనికులకు ఒకే విధంగా ఉండాలని, కార్పొరేట్ వ్యవస్థకు తాము వ్యతిరేకమని ఓట్ల కోసం తాము ఉచిత పథకాలకు వ్యతిరేకమన్నారు ప్రజాస్వామ్య దేశంలో కార్పొరేట్ వ్యవస్థ ఉండకూడదన్నదే తమ ఏకైక లక్ష్యం అన్నారు ,

# ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠా మహోత్సవాలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిరం ప్రాంగణంలో శ్రీ పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ పార్వతీదేవి అమ్మవారి ఉపాలయాల పునర్నిర్మాణ ప్రతిష్ఠా మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 19 నుంచి 23 వరకు ఐదు రోజుల పాటు పాంచాహ్నిక దీక్షాపూర్వక కార్యక్రమాలను నిర్వహించారు.ప్రతిష్ఠా కార్యక్రమాల్లో సహకరించిన నిర్మాణ దాతలు, ఆలయ అర్చకులు, సిబ్బంది, అర్చకుడు శ్రీ



సుబ్రహ్మణ్యం, ఆయన బృందం, భక్తులు, దేవాదాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులకు ఆలయ ఈఓ కె. సులోచన, అర్చకులు వేదుల శ్రీరామచంద్రమూర్తి, నిర్మాణ దాత బాలశెట్టి సత్యభామ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, శ్రావణ సోమవారం సందర్భంగా సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామివారికి తొలి అభిషేకం, అర్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ కె. సులోచన, నిర్మాణ దాత బాలశెట్టి సత్యభామతో పాటు పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# మండలానికి 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంకుడు గుంతలు మంజూరు

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంటింటా ఇంకుడు గుంతలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ శనివారం తెలిపారు. 113 సోఫిట్లు, 60 కమ్యూనిటీ సోఫిట్ లు మంజూరైనట్టు తెలిపారు. ఆయా పనులను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు త్వరితగతిన చేపట్టి పనులను వేగవంతంగా నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ విషయంలో ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి అ న్నారు. మురికి కాలువలు చివర నీళ్లు నిలిచి ఉన్న దగ్గర సోఫిట్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, పి ఆర్ ఏ ఈ కేశవరావు, ఏవో బి. తారా దేవి, ఏపీవో అద్దం కి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందులో సర్పంచులు, కౌన్సిలర్లు, పోలీసులతో అవగాహన

**ఇల్లందు, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

మాదకద్రవ్యాల మహమ్మారి యువత జీవితాలను చీకటిలోకి నెట్టేస్తోందని, ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాల్సిన సమయం వచ్చిందని ఇల్లందు పోలీసులు హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో సోమవారం ఇల్లందు పోలీస్ కార్యాలయంలో సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు సభ్యులతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సీఐ తాటిపాముల సురేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.సీఐ సురేష్ గౌడ్ మాట్లాడుతూ డ్రగ్స్ ఒక వ్యక్తి ఆరోగ్యాన్నే కాదు.. కుటుంబం, సమాజం, భవిష్యత్తును కూడా నాశనం చేస్తాయని అన్నారు. యువతను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించడం ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, ప్రజా ప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు. ఇల్లందును డ్రగ్స్





రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అత్యవసరమని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో.. ప్రతి వార్డులో అవగాహన కార్యక్రమాలుసర్పంచులు, కౌన్సిలర్లు తమ గ్రామాలు, వార్డుల్లో పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాల ద్వారా డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, చట్టపరమైన దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. యువతను మంచి మార్గంలో నడిపించేందుకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.అనుమానం వస్తే వెంటనే సమాచారం ఇవ్వండిబస్ స్టాండ్లు, పాన్ షాపులు, మెడికల్ షాపుల వద్ద అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచాలని సమావేశంలో నిర్ణయించారు. గంజాయి విక్రయాలు, డ్రగ్స్ వినియోగం లేదా సాగుకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా 8712671111 (ఈగల్) కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎస్ఐలు ఉమ, సారంగపాణి, కౌన్సిలర్లు కొర్లపాటి శివకిరణ్, మెరుగు కార్తీక్, కానిస్టేబుళ్లు షేక్ సలీముద్దీన్, పి. నాగేశ్వరావు, దుర్గాచారి, మహేష్, బన్ని లాల్, రాణి, ఎం. నాగేశ్వరావు, దండు సారయ్య,సర్పంచ్ శారద తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్ల జారీలో జాప్యాన్ని నివారించాలి

## తహసీల్దార్‌లో ఇద్దరు ఆర్ఐ నినియమించాలి

**ఇల్లెందు అర్బన్, ఆగస్టు24, ప్రభాతవార్త**

:ఇల్లందు తహసీల్దార్ కార్యాలయంలో తక్షణమే మరో ఆర్ ఐ నీ నియమించాలని టి డి పి నియోజక వర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐ 1, ఆర్ఐ2) విధులు నిర్వహించాల్సి ఉండగా ఆర్ఐ1 ఒక్కరే ఇల్లందు పట్టణం, ఇల్లందు రూరల్ ప్రాంతాల బాధ్యతలునిర్వహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారని అన్నారు. కుల, ఆదాయ, నివాస తదితర ధ్రువీకరణ పత్రాల కోసం ప్రతిరోజూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తహసీల్దార్ కార్యాలయానికివస్తున్నప్పటికీ సరైన సమయంలో సంబంధితఅధికారిఅందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందన్నారు. ఆర్ఐ1 ఉదయంసమయం మొత్తం క్షేత్రస్థాయి




విధుల్లో ఉండటంతోకార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదన్నారు. మధ్యాహ్నాభోజనవిరామంఅనంతరం సైతం సుమారు మూడు నుంచి నాలుగు గంటల సమయంలోకార్యాలయానికిచేరుకునేపరిస్థితిఉండ టంతో అప్పటివరకు వందలాది మంది ప్రజలు, విద్యార్థులు ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులకు కళాశాల ప్రవేశాలు, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ దరఖాస్తులు తదితర అవసరాలకు ధ్రువీకరణ పత్రాలు అత్యవసరంగా ఉండటంతో సమయానికి పత్రాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళలు, వృద్ధులు గంటల తరబడి కార్యాలయం వద్ద వేచి ఉండాల్సిరావడం బాధాకరమన్నారు. మధ్యాహ్నం విధులు నిర్వహించే సదరు ఆర్ఐ సైతం ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చేప్రజలతో దురుసుగా వ్యవహరిస్తూ ఇబ్బందులకుగురిచేస్తున్నారన ఫిర్యాదులు వస్తున్నాయని ముద్రగడ వంశీతెలిపారు. ఒకే ఆర్ఐపైపట్టణం,రూరల్ ప్రాంతాలబాధ్యతలుమోపడం వల్ల పని భారం పెరిగి ప్రజలకు సేవలు సకాలంలో అందడం లేదన్నారు. ఆర్ఐ2 పోస్టును వెంటనే భర్తీ చేయడంతో పాటు నియామకం జరిగే వరకు తాత్కాలికంగా మరో రెవెన్యూఅధికారిని అందుబాటులో ఉంచాలని డిమాండ్,చేశారు. ధ్రువీకరణ పత్రాల జారీకి ప్రత్యేక సమయాన్ని నిర్ణయించి టోకెన్ విధానం అమలు చేయాలని, ప్రజలు గంటల తరబడి కార్యాలయం వద్ద వేచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యపై జిల్లాఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇల్లందు ప్రజలకుసకాలంలో రెవెన్యూ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు.

# 19 కేజీల గంజాయితో ఇద్దరు అరెస్ట్

## సుకుమ నుంచి బెంగళూరుకు తరలిస్తుండగా పట్టివేత

### గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం - డీఎస్పీ అరుణ్ కుమార్

**భద్రాచలం క్రైమ్, ఆగస్టు 24(ప్రభాతవార్త):**

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను భద్రాచలం పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి 19 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో ఆదివారం రాత్రి పోలీసులు నిర్వహించిన పెట్రోలింగ్‌లో ఈ పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు.భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ ఎస్సై వి. సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని



విచారించారు. వారు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అజయ్ అలియాస్ అజయ్ సైని, ఉజ్వల్ అలియాస్ ఉజ్వల్ సైనిగా గుర్తించారు.పోలీసుల విచారణలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి రవాణాకు పాల్పడుతున్నట్లు వెల్లడైనట్లు తెలిపారు. మహమ్మద్ అష్రఫ్ ఖురేషి అనే వ్యక్తి రెండు ట్రాలీ లగేజ్ బ్యాగుల్లో గంజాయి ప్యాకెట్లను ఉంచి, బెంగళూరులోని సతీష్ అనే వ్యక్తికి అందజేయాలని సూచించినట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో సుకుమ ప్రాంతం నుంచి గంజాయిని తీసుకుని భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకున్న వారు బెంగళూరు వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉండగా పోలీసులకు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 19 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ హెచ్చరించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కట్టడి చేయడంతో పాటు గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని తెలిపారు.




# జమ్మిలా బేగం కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇల్లందు, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



ఇల్లందు మున్సిపాలిటీ 17వ వార్డు నివాసి ఎస్కే జమ్మిలా బేగం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని శ్రీహరి వాసం గ్రూప్ చైర్మన్ పెండేల హరికృష్ణ పరామర్శించారు. మృతురాలి కుమారుడు ఎస్కే షాహిన్ నివాసానికి వెళ్లిన హరికృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆపదలో ఉన్న అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని పేర్కొంటూ ఎస్కే షాహిన్ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కుటుంబం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో అందిన ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని ఎస్కే షాహిన్ తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన పెండేల హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవాభావంతో ముందుకు వస్తున్న వారిని దేవుడు ఎల్లప్పుడూ చల్లగా చూడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు మాడిశెట్టి రాజు, జియా, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం కుదుట పడాలని అన్నదానం

**ఇల్లెందు అర్బన్, ఆగస్టు24, ప్రభాతవార్త**



:సేవా మూర్తి ముజాహిద్ త్వరగా కోలుకోవాలని ఇల్లందులోని వివిధ కాలనీలో సోమవారం అన్నదానం చేశారు.ఇల్లందు పట్టణంలో నిరంతరం సేవా కార్యక్రమాలతోముందుండే, వందలాదిమందిదివ్యాంగులకు, వృద్ధులకు, నిరుపేదలకు అండగా నిలుస్తున్న సాజన్ దివ్యంగులు వృద్ధుల మానవసేవట్రస్ట్,వ్యవస్థాపకులు ముజాహిద్ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతోబాధపడుతున్నారు.ఆయన త్వరగా కోలుకొని తిరిగి సేవా కార్యక్రమాల్లోకి రావాలని ఆకాంక్షిస్తూ, సాజన్ ట్రస్ట్ కుటుంబ సభ్యులు రాజు, వాసు, అన్వేష్ తదితర సభ్యులు ఇల్లందులోని వివిధ కాలనీలోనివసిస్తున్న సుమారు 100 మంది నిరుపేద వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులుచిన్నారులకు అన్నదాన ం నిర్వహించారు.

ప్రతిరోజూపేదల ఆకలితీర్చే ముజాహిద్ అనారోగ్యంతో ఉండటంతో, ఆయన సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన ఆరోగ్యం కోసమే ఈ అన్నదానం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆకలితో ఉన్న వారికి కడుపునిండా అన్నం పెట్టి, ఆ పుణ్యఫలం ముజాహిద్ కి దక్కాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా అన్నదానం అందుకున్న వృద్ధులు, మహిళలు ముజాహిద్ త్వరగా కోలుకోవాలని మనసారా దీవించారు.మా లాంటి పేదలకు ఎప్పుడూ అండగా ఉండే ముజాహిద్ అన్న త్వరగా కోలుకోవాలన్నారు ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ల ఆయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వాలనీ, అని ఒక వృద్ధురాలుదీవించారు.ఎంతో మంది దివ్యాంగులకు కాళ్లు, చేతులు అయి నిలిచిన మంచి మనసున్న అన్నకు ఏఆపదరాకూడదు. ఆయన త్వరగా లేచి మళ్లీ మా దగ్గరకు వచ్చి సేవా కార్యక్రమాలు చేయాలని దేవుడిని వేడుకుంటున్నాం అనిమరోవృద్ధుడుఆవేదనతోఅన్నారు.అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ముజాహిద్ అన్న మాకు ప్రెసిడెంట్ మాత్రమే కాదు, మా కుటుంబ పెద్ద దిక్కు. ఆయన అనారోగ్యంతో ఉండటం మాకు చాలా బాధగా ఉంది. ఆయన నేర్పిన సేవా మార్గంలోనే ఆయన ఆరోగ్యం కోసం ఇల్లందులోని వివిధ కాలనీలో ఈ అన్నదానం చేశాం. వంద మంది నిరుపేదల దీవెనలు ఆయనకు రక్షగా నిలిచి, ఆయనత్వరగాకోలుకుంటారని నమ్ముతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎన్‌సీఎస్‌టీ సభ్యుడు జాతోత్ హుస్సేన్‌కు కలెక్టర్ అంకిత్ ఘన స్వాగతం

కొత్తగూడెం , ప్రభాతవార్త, ఆగస్టు 24:



జిల్లా పర్యటనకు విచ్చేసిన నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ (విదిళీగి) గౌరవ సభ్యులు జాతోత్ హుస్సేన్‌కు సింగరేణి గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పూల మొక్కను అందించి గౌరవ సభ్యులను సాదరంగా ఆహ్వానించారు. జిల్లాలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, వారికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గిరిజనులకు మెరుగైన మౌలిక వసతులు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అందిస్తున్న సేవలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, ఆగస్టు 24:



భారత జాతి సంస్కృతి సంప్రదాయాలలో ఒకటైన రక్షా బంధన్ పండుగ, సోదర సోదరీమణుల ఆత్మీయ ప్రేమకు చిహ్నమైన పండుగ వేడుకలను ముందస్తుగా ఈ రోజు కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీ సోదరీమణులు కలెక్టరేట్ లోని అధికారులందరికీ రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందనకు, అన్ని శాఖల అధికారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మకుమారీస్ కొత్తగూడెం శాఖ నిర్వాహకురాలు బ్రహ్మకుమారీ మహేశ్వరి, అంజలి, సురేష్ పాల్గొన్నారు.

## శేషగిరిరావును పరామర్శించిన :ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ములకలపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన క్షీమన తెలంగాణఖ దినపత్రిక రిపోర్టర్ అయితా శేషగిరిరావును అశ్వారావుపేట ఎమ్మెల్యే, జారె ఆదినారాయణ సోమవారం పరామర్శించారు. ఇటీవల హెర్నియా శస్త్రచికిత్స చేయించుకున్న శేషగిరిరావు ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న జారె ఆదినారాయణ ఆయన నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జహీర్, తాండ్ర ప్రభాకర్, పెటేటి నరసింహారావు, గాడి తిరుపతిరెడ్డి, కారం సుధీర్, కొప్పుల రాంబాబు, మడకం శ్రీను, జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 27న టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా : కలెక్టర్, ఎస్పీలకు నోటీసు అందజేత

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, ఆగస్టు 24:



ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 27న చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి సంబంధించిన నోటీసును టీజీఈజేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ప్రతినిధులు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు అందజేశారు. కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో ఈ నిరసన కార్యక్రమం జరగనుందని నాయకులు తెలిపారు. ప్రధాన డిమాండ్లు: రెండవ వేతన సవరణ నివేదికను వెంటనే సాధించి అమలు చేయాలి. పెండింగ్ లో ఉన్న ఆరు కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలి. సహకార పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. పెండింగ్ బిల్లులను నెలకు రెండు వేల కోట్ల రూపాయల చొప్పున తక్షణమే చెల్లించాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. టీజీఈజేఏసీ జిల్లా ఛైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు (ఎం.వి.ఎల్), విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వేప్లీ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు రామ్ రవి తదితరులు పాల్గొన్నారు

## మండలంలో జారే విస్తృత పర్యటన

**రూ.6.89 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

ములకలపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):



ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం విస్తృతంగా పర్యటించారు. పాతగుండాలపాడు, తిమ్మంపేట, పొగళ్లపల్లి, చౌటిగూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మండలంలో సుమారు రూ.6.89 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పాతగుండాలపాడులో రూ.6 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు, రూ.12 లక్షలతో సీసీ రోడ్డు, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. తిమ్మంపేటలో ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పొగళ్లపల్లిలో పాఠశాలలు, సబ్‌సెంటర్‌కు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. చౌటిగూడెంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ స్వాతి బిందు, ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ రమేష్, విద్యుత్ శాఖ ఏఈ నరేష్, ఐటీడీఏ సుబ్బరాజు, హౌసింగ్ ఏఈ శ్రీధర్, ఎఫ్‌ఆర్‌ఓ సులోచన, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్, సర్పంచులు కారం వెంకటేష్, మడకం రవి, తుర్రం శ్రీను, తానం పద్మ, కల్లూరి కిషోర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జహీర్, తాండ్ర ప్రభాకర్, పెటేటి నరసింహారావు, గాడి తిరుపతిరెడ్డి, కారం సుధీర్, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## ప్రజావాణికి కార్యక్రమానికి 6 దరఖాస్తులు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంకు ఆరు (6) దరఖాస్తులు అందాయి. ప్రభుత్వం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం అందించే ఉద్దేశంతో మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ గ్రీవెన్స్ డే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో 2వ వారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. కాగాఈ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మొత్తం 6 దరఖాస్తులు అందాయని అందులో పంచాయతీ రాజ్ శాఖకు చెందినవి 2 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు 3 దరఖాస్తులు, హౌసింగ్ శాఖ 1 దరఖాస్తు వచ్చినట్లు ఎంపిడిఓ కిషోర్ తెలిపారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకునే విధంగా సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమీషనర్ దిలీప్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తండ్రి పై కుమారులు దాడి కేసు నమోదు

దమ్మపేట రూరల్ ఆగస్టు 24 ప్రభాతవార్త :

మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీకి నివాసి నార్లపాటి వెంకటేశ్వరరావు తన నలుగురు కుమారులు తనపై, తన మారో కుమారుడు, కోడలపై ఆస్తి కోసం దాడి చేశారని దమ్మపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించి పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఈ నెల 25న కొత్తగూడెంలో ఓటర్ల జాబితా సవరణ ఫేజ్ 2 ట్రైనింగ్ క్యాంపు : విధిగా హాజరు కావాలి కొత్వాల

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, ఆగస్టు 24:

ఈ నెల 25వ తేదీన కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బీఎల్ఏలు, సూపర్ వైజర్లకు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు జిల్లా పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులకు ట్రైనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాల్వంచ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఎల్ఏలు, సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీ ఎస్ఐఆర్ ఇన్‌ఛార్జ్, కోఆర్డినేటర్ ఎం. లింగోజీతో కలిసి కొత్వాల పాల్గొని ఓటర్ జాబితా సవరణ ఎస్ఐఆర్ ఫేజ్2 పై దిశా నిర్దేశం చేశారు. బీఎల్ఏలు, సూపర్ వైజర్లకు కొత్త ఓటర్ లిస్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఓటర్ నమోదులో ఎస్ఐఆర్ ఫేజ్2 కీలకమైనదని, బీఎల్ఏలు కీలకంగా వ్యవహరించాలని, మంగళవారం జరిగే ప్రత్యేక ట్రైనింగ్ క్యాంపులో అందరూ విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దబాబు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, బీఎల్ఏలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి.

.ఏన్కూరు,ఆగస్టు 24, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే..ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుందని మండల ప్రజా పరిషత్ అభి వృద్ధి అధికారి (ఎంపీడీవో) పల్లి.భాగ్యశ్రీ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరి ష్కరించేందుకు ప్రతి సోమవారం..మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో ఉదయం 10:00 గంటల నుండి..మ ధ్యాహ్నం1:00 గంట వరకు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుంది.దీనిలో భాగంగా..మండల కేంద్ర మైన ఏనుకూరులోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్ర మాన్ని ప్రారంభించి..ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పల్లి.భాగ్యశ్రీ మాట్లాడు తూ.. ప్రజావాణికి మొత్తం :5. దరఖాస్తులు అందాయని ఆమె తె ా లి ఎ ా ం ‌ ‌ ం . అ ం ద ‌ ం ల ో ఎంపీడీవోకి..1..ఎమ్మార్వోకి..3.. డిజేబుల్ ఖమ్మం వెల్ఫేర్ కి..1. దరఖాస్తులు వచ్చాయని ఆమె అన్నారు.అందిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమో దు చేసి రసీదులు అందజేశామని ఆమె పేర్కొన్నారు.ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి..వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని సంబంధిత పోర్టల్ లో నమోదు చేసి..ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేందుకు చ ర్యలు చేపడతామని ఆమె అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె ఆదేశించారు.సంబంధిత శాఖల అధికారులు ప్రజలనుంచి వినతులను స్వీకరించి..తమ పరిధిలో ని సమస్యలను పరిష్కరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమె



సూచించారు.ప్రజలు తమ సమ స్యల పరిష్కారం కోసం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.మం డలంలోని మొత్తం 21 ప్రభుత్వ శాఖలకు గాను..18 శాఖల అధికారులు ఈ ప్రజావాణికి హాజరయ్యారని ఆమె వెల్ల డించారు.మిగిలిన మూడు శాఖలు అధికారులు ఖమ్మం నందు హాజరయ్యారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్,మండల తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు,వివిధ మండల శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నీరు మండల రైతులకు ఇవ్వాలి

కారేపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త

సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు త్రాగునీరు సింగరేణి మండల రైతులకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి సిపిఎం సీనియర్ నాయకులు, బాజు మల్లయి గూడెం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ కరపటి రాములు గ 13వ వర్ధంతి సభ వజ్జా రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవిస్తున్న గిరిజన గిరిజనేతర పోడు వ్యవసాయ పేదలకు వర్షపు నీరు ఆ నీటితో నిండే చెరువులు,కుంటలు,బోర్లు, బావులు మినహా శాశ్వతమైన నీటి వనరులు లేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి మండలం పట్ల నిర్లక్ష్య వైఖరిని ఆవలంబిస్తున్నాయని విమర్శించారు. సింగరేణి మండలానికి సంబంధించిన మధ్యతరగతి పేద రైతుల భూములను సీతారామ ప్రాజెక్టు కాలువలకు ఇస్తున్నప్పటికీ 2013 భూ



నిర్వాసితులు చట్టాన్ని అమలుపరిచే పద్ధతిలో లేవని ఆ కాలువ ద్వారా చుక్క నీరు కూడా సింగరేణి మండల భూములకు రావని అన్నారు. గుట్టని దాటించకుండా ఈ కాలవుల గుండా నీరు ఎలా వెళ్తుందో ఎక్కడికి వెళ్తుందో ఈ ప్రాంత భూములకు నీళ్ల ఇవ్వకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా వైద్య సౌకర్యాలతో పాటు భూ సంబంధిత సమస్యలపై మరియు కరపటి రాములు ప్రజా ప్రతినిధిగా కమ్యూనిస్టుగా అనేక సౌకర్యాలు పోరాటాల కల్పనలో ముందుండి ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరచి ప్రజా సమస్యలపై పోరాడటమే కరపటి రాములుకి ఇచ్చే నిజమైన నివాళి అని కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ దుగ్గి కృష్ణ,కొండబోయిన నాగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు,మండల కమిటీ సభ్యులు సురభాగ దనమ్మ యనమనగండ్ల రవి బాబు, శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, పార్టీ సభ్యులు షేర్ వెంకటేశ్వర్లు, బచ్చల బుజ్జమ్మ, బచ్చల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కరపటి రంబాయమ్మ, భారత లక్ష్మి, బజ్జల వంశీకృష్ణ, ధరావత్ సరిత, కరపటి రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల నందు అల్పాహారం ప్రారంభం

వైరా టౌన్ ఆగస్టు 24 (ప్రభాతవార్త)

20 వ వార్డ్ శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ అల్పాహారం కార్యక్రమం అనేది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద,బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగక రంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో



విద్యార్థుల కు పుస్తకాలు,యూనిఫామ్, మధ్యాన్నం భోజనం తో పాటుగా ఇప్పుడు అల్పాహారం కూడా అందిచడం హర్షించదగిన విషయం అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంపు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలుచేస్తుంద న్నారు. విద్యార్థుల కొరకు ప్రభుత్వ తీసుకొచ్చిన ఈ పథకాల పట్ల విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ రామకృష్ణ రెడ్డి,కరుణ, మరియు వార్డ్ కాంగ్రెస్ నాయకులూ వంకడోత్ బిక్యా, ఎస్.కె రహీం (పండు), తేజావత్ నాగేశ్వరరావు,గుగులోత్ ఉపేందర్,కొర్ర వెంకటేశ్వర్లు, ఎస్.కె హర్షత్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండగకు విశిష్ట స్థానం

కారేపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త

బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ తీజ్ అని అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా గ్రామంలో డీజే లను ఏర్పాటు చేసి బంజారా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా తొమ్మిది రోజులుగా యువతులు భక్తిశ్రద్ధలతో తీజ్ పూజలు నిర్వహించి, సోమవారం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవతలకు నైవేద్యాలు సమర్పించి, బంజారా సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు.



ప్రకృతిని, పంటలను, పశుసంపదను గౌరవించే బంజారా సమాజంలో తీజ్ పండుగకు విశిష్ట స్థానం ఉందని సర్పంచ్ తెలిపారు. తీజ్ పండుగ ప్రజలందరినీ ఒక్కచోట చేర్చి ఐక్యతను చాటుతుందన్నారు.ఈకార్యక్రమంలోగ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## వర్షాల వేళ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండండి

### ఇంటి ముందు నీరు నిలవకుండా చేయండి

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

వైరా టౌన్ ఆగస్టు 24 (ప్రభాతవార్త)



ఖమ్మం జిల్లాలో వచ్చే 7 రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందిని తెలంగాణ ప్రజా ఆరోగ్య శాఖ తెలిపిందని. కావున వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రజలందరూ అప్రమతతో ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు. వర్షాలతో దోమల బెడద పెరిగే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. కిటికీలు, తలుపులకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలిఅని మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా నివారణకు ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించి నిల్వ నీటిని తొలగించాలని డాక్టర్ చంద్రకళ సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించేందుకు కాచి చల్లార్చిన లేదా ఫిల్టర్ చేసిన నీటినే తాగాలి. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. వైరల్ జ్వరాలు, ఇన్‌ఫ్లుయెంజా లక్షణాలు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని. అత్యవసర పరిస్థితుల్లో 108కు కాల్ చేయాలి. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ద్రవాలు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచారని ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి ని ఆమె తెలిపారు.

## షాదీ ఖానా కమిటీ చైర్మన్‌గా మహమ్మద్ యాకూబ్ అలీ



కారేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త

సింగరేణి మండల కేంద్రంలో గలకారేపల్లి షాదీఖానా నూతన కమిటీని నియమిస్తూ ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. షాదీఖానా కమిటీ చైర్మన్ గా మహమ్మద్ యాకుబ్ అలీ, వైస్ చైర్మన్ గా షేక్ మజీద్ పాషా, కార్యదర్శిగా ఎండి సల్మా, సభ్యులుగా షేక్ యాకుబ్ పాషా, షేక్ ఖదీర్ నియామకమయ్యారు. అందుకు సంబంధించిన నియామక ప్రతులను తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బి.పద్మ కు నూతన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ ఇతర నాయకులు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచులు సీనియర్ కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## తాటిపూడి లో ఆర్అండ్‌బీ రోడ్డుకు మరమ్మతులు చెయ్యాలి

వైరా టౌన్ ఆగస్టు 24 (ప్రభాతవార్త)

వైరా మండలంలోని తాటిపూడి గ్రామంలో దెబ్బతిన్న ఆర్అండ్‌బీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజ్ కోరారు. ఈ మేరకు సోమవారం వైరాలోని ఆర్అండ్‌బీ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సర్పంచ్ తెలిపారు. పరిస్థితి మరింత విషమించి ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అనంతరం ఆర్అండ్‌బీ అధికారితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. అధికారులు స్పందించి తాటిపూడి ఆర్అండ్‌బీ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మండలంలోని ప్రజా సమస్యల పరిష్కరించండి

తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 24.

మండలంలోని నిరుపేదలకు సంబంధించిన ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ,ఎస్ ఆర్ ఇ జి ఎస్ చెల్లింపులు, విద్య, అంగన్వాడీ, ప్రభుత్వ వైద్య సదుపాయాల సమస్యలను పరిష్కరించవలసిందిగా బి ఎస్ పి నాయకులు సోమవారం గ్రీవెన్స్ లో అధికారులకి వినతిపత్రం అందజేశారు. తిరుమలాయపాలెంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల సమీపంలో గత ప్రభుత్వం వంద కు పైగా ఇండ్ల స్థలాలకు సంబంధించిన లబ్ధిదారులకి పట్టాలు అందించినప్పటికీ, లబ్ధిదారులకు ఇప్పటి వరకు స్థలాలను చూపించి అప్పగించకపోవడంతో నాలుగు నుండి ఐదు సంవత్సరాలుగా నిరుపేదలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ఇస్తామని ప్రకటిస్తున్నందున, అర్హులైన లబ్ధిదారులకు



స్థలాలను వెంటనే చూపించి అప్పగించవలన్నారు. ఎస్ ఆర్ ఇ జి ఎస్ పథకం కింద చెల్లించాల్సిన మొత్తాలకు సంబంధించిన ఫోటోలు, కొలతల ప్రక్రియ సకాలంలో పూర్తికాకపోవడంతో ఫైనల్ బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. .తిరుమలాయ పాలెంలో ఐ టి ఐ కళాశాల నిర్మాణం మంజూరైన ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. అంగన్వాడీ సెంటర్-2భవనం దాదాపు 80 పనులు పూర్తయినప్పటికీ, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ తదితర పనులు పూర్తికాక అసంపూర్తిగా ఉందన్నారు. . పేద ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరం. రేడియాలజీ సిబ్బంది ఉన్నప్పటికీ కనీసం మొబైల్ ఎక్స్‌రే సదుపాయం కూడా లేకపోవడం బాధాకరం. గర్భిణీలకు అవసరమైన స్కానింగ్ సదుపాయం అందుబాటులో లేదన్నారు. చిన్నారులకు అవసరమైన ఫోటోథెరపీ సదుపాయం తగిన స్థాయిలో లేదు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ సౌకర్యాలు కల్పించాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించి, కాలపరిమితితో పరిష్కరించాలని కొమ్ము. పూలే, జె ఏ సి నాయకులు నితీష్ మహారాజ్ తదితరులు కోరారు..

# గంజాయి నియంత్రణ కోసం యాక్షన్ ప్లాన్

నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గంజాయి నియంత్రణ కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.కిషన్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.కిషన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకి గంజాయి రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భద్రాచలం లో ప్రత్యేకంగా ఎన్ఫోర్స్మెంట్ టీమ్ ను ఏర్పాటు



చేసినట్లు చెప్పారు. నిరంతరం ప్రత్యేక నిఘా ద్వారా గంజాయిని కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ను సారాయి రహిత డివిజన్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అంతర్ రాష్ట్ర చెకోపోస్టుల ద్వారా ఎన్డీపీ మద్యం ను అరికడుతున్నట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల మద్యం ను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదన్నారు. అక్రమ వ్యాపారం పై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ కి మించి విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. మద్యం వ్యాపారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. లేని పక్షంలో చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. బెల్టు షాపుల నిర్వహణ పై కేసులు నమోదు చేస్తామన్నారు. నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ భవనం మరమ్మత్తు పనుల కోసం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.10 లక్షలు నిధులు మంజూరు ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి స్టేషన్ ఇంచార్జ్ సీఐ టి.లత పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమాపై సందిగ్ధం వీడాలి.

తిరుమలాయపాలెం ప్రభాతవార్త

ఆగస్టు 24 రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్న రైతు బీమా పథకంపై సందిగ్ధం నెలకొన్నది. బీమా గడువు ముగిసి వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు, రైతు కుటుంబాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వారం రోజుల్లో జిల్లాలోని ఆయా గ్రామాల్లో 12 మంది మృతి చెందడం కలవరానికి గురి చేస్తున్నది. యేటా ఆగస్టు 15వ తేదీకి ముందే వ్యవసాయ భూములు పట్టాలు కలిగిన రైతుల పేరిట ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తుంది. కానీ ఈ ఏడాది ఇంతవరకు చెల్లించక పోవడంలో ఆంతర్యమేమిటనే చర్చ జరుగుతున్నది. అయితే రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2వ తేదీ నుంచి ఇందిరమ్మ బీమా పథకాన్ని అమల్లోకి తీసుకవచ్చిన ప్రభుత్వం దానికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించ లేదు. ఈ పథకాన్ని తీసుక వస్తున్నందున, రైతు బీమా పథకం ఉండక పోవచ్చనే ప్రచారం జరుగుతున్నది.రైతు బీమాకు ప్రాధాన్యం.రైతు కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో 2019 ఆగస్టు 15న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమల్లోకి తీసుక వచ్చింది. రైతులు సహజ మరణం పొందినా, ప్రమాదవశాత్తు మరణించినా కూడా వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల పరిహారం అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందించి భారత బీమా సంస్థ (ఎల్ఐసీ)తో ఒప్పందం కుదుర్చుకొని . రైతు కుటుంబానికి అకస్మాత్తుగా రైతు మరణం తర్వాత మరణించిన రైతు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా ఐదు



లక్షల రూపాయలు అందడం వలన పంట నష్టాలు, అప్పులు, పిల్లల చదువులు, కుటుంబ అవసరాలకు కొంత ఊరట ఆ కుటుంబానికి లభించింది. ఈ పథకం కింద గతేడాది 96,850మంది రైతులకు ప్రభుత్వం రైతుబీమా కల్పించింది. ఒక్కో రైతుకు 3,400 రూపాయల చొప్పున ప్రభుత్వం 32 కోట్ల 92 లక్షల 90 వేల రూపాయల ప్రీమియం చెల్లించింది. బీమా కాలంలో జిల్లాలో 421 మంది రైతులు మృతి చెందగా, ఒక్కో కుటుంబానికి 5 లక్షల చొప్పున 21 కోట్ల 5 లక్షల రూపాయల పరిహారం అందింది. ఈ గణాంకాలే రైతు కుటుంబాలకు ఈ పథకం ఎంతటి భరోసానిస్తుందో చెబుతున్నాయి.12 కుటుంబాల పరిస్థితి ఏమిటి ?బీమా గడువు ముగిసిన వెంటనే రైతుల మరణాలు చోటు చేసుకోవడంతో ఆయా కుటుంబాలు ఇప్పుడు ప్రభుత్వం వైపు చూస్తున్నాయి. రైతు బీమా కొనసాగుతున్నదా? కొత్త పాలసీకి సంబంధించిన ప్రక్రియ పూర్తయిందా? విషయం తెలియక కుటుంబ సభ్యులు ఆందోళన చెంద తున్నారు. 5 లక్షల రూపాయల పరిహారం అందుతుందన్న నమ్మకంతో ఉన్న కుటుంబాలకు ఇప్పుడు స్పష్టత




లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది రైతు బీమా గడువు ఈనెల 14తో ముగిసింది. సాధారణంగా కొత్త బీమా కాలానికి ముందుగానే ప్రీమియం చెల్లింపులు, రైతుల వివరాల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంటుంది. అయితే ఈసారి గడువు ముగిసే వరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన లేకపోవడం రైతుల్లో సందేహాలకు తావిస్తోంది. అసలు ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా, లేదా అనే సంశయం రైతుల్లో నెలకొన్నది.ప్రభుత్వం ఈ పథకం అమలుపై స్పష్టత ఇవ్వాలి.రైతు బీమా పథకం అమలుపై ప్రభుత్వం ప్రకటన చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రీమియం చెల్లింపు పరిస్థితి, కొత్త బీమా కాలం, అర్హులైన రైతుల సంఖ్య, గడువు ముగిసిన తర్వాత జరిగిన మరణాలకు వర్తించే నిబంధనలు, పెండింగ్ క్లెయిమ్‌ల పరిస్థితిపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ముఖ్యంగా ఇప్పటికే జిల్లాలో మరణించిన 12 మంది రైతుల కుటుంబాలకు బీమా పరిహారం అందుతుందా? లేదా? అన్నది ప్రభుత్వం తక్షణమే తేల్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా రైతు బీమా పథకం అమలు గురించి స్పష్టత ఇవ్వాలని జిల్లా రైతులు కోరుతున్నారు




# మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం



నేలకొండపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త:

అఖిల భారత కిసాన్ సభ జాతీయ నాయకులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు సారంపల్లి మల్లారెడ్డి రైతాంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు కొనియాడారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు సారంపల్లి మల్లారెడ్డి ఆకస్మిక మృతిని పురస్కరించుకుని తెలంగాణ రైతు సంఘం, సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవన్ నందు సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటంకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మల్లారెడ్డి కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం సారంపల్లి మల్లారెడ్డి అంకితభావంతో పని చేశారని చెప్పారు. సారంపల్లి మల్లారెడ్డి అకాల మృతి రైతాంగానికి తీరని లోటు అని ఆయన తెలిపారు. రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రతి ఒక్కరూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కొత్తూరు వెంకటాచారి, రావెళ్ల అజయ్ కుమార్, తెల్లమేకల శేషుబాబు, పాల్గొన్నారు

# ఆహార భద్రత కార్డులకు మరింత భద్రత



నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

ఆహార భద్రత కార్డులకు తెలంగాణ ప్రభుత్వం మరింత భద్రత కల్పిస్తుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. సోమవారం కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రతీ పేదోడు కూడా సన్న బియ్యంను తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. స్మార్ట్ కార్డుల వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఎంత భారమైన ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. ఇటీవల ప్రభుత్వం అనేక నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీవో యం.యర్రయ్య. కొత్త కొత్తూరు గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతి, ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన రావు, జీపీవో షేక్.జానిమియా, కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామ పంచాయతీలలో సోమవారం రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో జరిగిన పంపిణీ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ లు, కార్యదర్శులు, వార్డు మెంబర్లు, రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాల్లో ప్రత్యేక వనమహోత్సవం

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ....**

**వన మహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి**

**మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి**

**ఖమ్మం జిల్లాలో 31.30 లక్షల లక్ష్యానికి గాను 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యం పూర్తి**

**ఆగస్టు 25న మంగళవారం ఖమ్మం జిల్లాలో ఒకే రోజు లక్ష మొక్కలు నాటేలా కార్యాచరణ**






**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం భారీ స్థాయిలో మొక్కలు నాటే ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను, డిఎఫ్ఓ లను ఆదేశించారు. వన మహోత్సవ కార్యక్రమంపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఎఫ్ఓలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటి వరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 9 శాతం లక్ష్యం మాత్రమే పూర్తయిందని, హెచ్ఎండీఏ, సూర్యాపేట, 3 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు, సంగారెడ్డి ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ లక్ష్యం పూర్తయిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో లక్ష్య సాధనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వేగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. వన మహోత్సవంలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. మొక్కల మనుగడ శాతం అధికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వెంటనే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని అన్నారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల పరిస్థితిపై ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా వినియోగించుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ చివరి నాటికి అన్ని లక్ష్యాలను పూర్తి చేసేలా కలెక్టర్లు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో భారీ స్థాయిలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మంగళవారం నిర్వహించే సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలపై ప్రజలకు మంచి సందేశం వెళ్లేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో సాధ్యమైన చోట అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. దేవాలయ పరిసర ప్రాంతంలో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని మంత్రి ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో 67 శాతం లక్ష్యం పూర్తిజిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద 31.30 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. మంత్రి సూచనల మేరకు మంగళవారం జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 2 లక్షలకు పైగా గుంతలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మంగళవారం ఒకే రోజు 1 లక్ష మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖమ్మం నుంచి వ్యవసాయ శాఖ మంత్రి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండల, గ్రామ స్థాయిల్లో కూడా ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పాఠశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మంగళవారం 1 లక్ష మొక్కలు నాటే లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు. మండలాల వారీగా స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి, ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని డిఎఫ్ఓకు సూచించారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, అన్ని వర్గాల ప్రజలను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డీఆర్‌డీఓ బి. శిరీష, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం

**ప్రభుత్వ కుట్రలకు భయపడేది లేదు**

**అత్యుత్సాహం ప్రదర్శించే అధికారుల పేర్లు నమోదు చేసుకోవాలి**

**ప్రతి ఒక్క కార్యకర్త,నాయకులు ఐక్యతతో ఉండాలి**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24**

ఎన్ని కేసులు పెట్టి అణచివేయాలని చూసినా భయపడేది లేదని, ప్రజల పక్షాన నిలబడి గొంతు విప్పుతూ పోరాటం కొన సాగిస్తానని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు విభేదాలు వీడిఐక్యతతో పని చేయాలని, ప్రజల పక్షాన బలమైన ప్రతిపక్షంగా గొంతు విప్పాలని, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఇచ్చిన మాట నెరవేర్చకపోవడంతో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం తనపై ఎన్నో రకాల అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందని, పీడీ యాక్ట్ పెట్టేందుకు కూడా కుట్రలు చేసిందని మండిపడ్డారు. చివరికి పోలీసుల ద్వారా తప్పుడు కేసులు పెట్టించినా, న్యాయస్థానం వాటిని కొట్టివేసిందని తెలిపారు. మణుగూరులోని 15 ఎకరాలు, కరకగూడెంలో వంశపారంపర్యంగా వచ్చిన 50 ఎకరాలు, భద్రాచలంలోని 30 సెంట్ల స్థలంపై కూడా కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యముంటే తమ భూముల లెక్కలు చెప్పాలని సవాల్ విసిరారు. ఖిఖినా భూములను పేద ప్రజలకు పంచేందుకు నేను సిద్ధం, మీ భూములను పంచేందుకు మీరు సిద్ధమా?ఖిఖి అని ప్రశ్నించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమని, అత్యుత్సాహం ప్రదర్శించే అధికారులకు భవిష్యత్తులో శంకరగిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు. వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా కార్యకర్తలను పోలీసులు కావాలని వేధిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు పెట్టే తప్పుడు పోస్టులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యకర్తలు ఆవేశంతో కాకుండా సమన్వయంతో వ్యవహరించాలని, పినపాక నియోజకవర్గంలో గతంలో మంజూరైన రూ.75 కోట్ల పనులను నిలిపివేసిన ప్రభుత్వంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కొమరం భీమ్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముందు కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు,ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరుతను చంపి చర్మం.. 17 గోర్లు! అమ్మకానికి బేరం.. నలుగురు అరెస్ట్

**అటవీ జంతువులపై కిరాతకం.. డబ్బు కోసం వన్యప్రాణిని హతమార్చిన ముఠా**

**చర్మం, గోర్లతో కొనుగోలుదారుల కోసం వేట.. పోలీసులకు చిక్కిన నలుగురు**



**కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త, ఆగస్టు 24:**

డబ్బు కోసం వన్యప్రాణిని హతమార్చి దాని చర్మం, గోర్లను అక్రమంగా విక్రయించేందుకు బేరసారాలకు దిగిన నలుగురు వ్యక్తులు పోలీసు లకు చిక్కారు. చింతూరు అటవీ ప్రాంతంలో గుంతలో చిక్కుకున్న చిరుతపులిని రాళ్లు, కర్రలతో కొట్టి, భాణాలు విసిరి చంపినట్లు నింది తులు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. వారి వద్ద నుంచి చిరుతపులి చర్మం, 17 గోర్లు స్వాధీనం చేసుకున్నారు. తాళ్లగొమ్మూరులోని ఓ ఇంటి వద్ద చిరుత చర్మం, గోర్లతో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిపై విశ్వసనీయ సమాచారం అందడంతో బూర్గంపహాడ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. చిన్న బ్యాగ్‌లో దాచిన చిరుత చర్మం, గోర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గుంతలో చిక్కిన చిరుతకు మృత్యుశి! పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. గత ఏడాది వేసవిలో చింతూరు మండలం గమ్మలకోట గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుంతలో పడి బయటకు రాలేని స్థితిలో ఉన్న చిరుతను నిందితులు గుర్తించినట్లు తెలిపారు. దానిని రక్షించే ప్రయత్నం చేయకుండా రాళ్లు, కర్రలతో కొట్టి, భాణాలు విసిరి హతమార్చినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. చర్మం ఎండబెట్టి.. గోర్లు దాచిపెట్టి.. చిరుతను హతమార్చిన అనంతరం దాని చర్మాన్ని తొలగించి ఎండబెట్టడంతో పాటు గోర్లను వేరు చేసి భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వాటిని విక్రయించి భారీగా డబ్బు సంపాదించేందుకు ప్రయత్నించినట్లు వెల్లడించారు. కొనుగోలుదారుల కోసం అన్వేషణ.. పోలీసుల వలలో ముఠాసారపాకకు చెందిన చల్లా అనిల్ కుమార్ కొనుగోలుదారులను సంప్రదించి చిరుత చర్మం, గోర్ల విక్రయానికి సహకరిస్తానని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. దీంతో కుంజ భద్రయ్య, కుంజా గంగరాజు, మడవి కన్నయ్యలు చిరుత చర్మం, 17 గోర్లను చిన్న బ్యాగ్‌లో పెట్టుకుని తాళ్ల గొమ్మూరులోని అనిల్ కుమార్ ఇంటికి తీసుకు వచ్చారు. విక్రయానికి ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్నవిచిరుతపులి చర్మం – 1చిరుతపులి గోర్లు – 17చిన్న బ్యాగ్ – 1అరెస్టయిన నిందితులుచల్లా అనిల్ కుమార్ (తాళ్లగొమ్మూరు, సారపాక), కుంజ భద్రయ్య, కుంజా గంగరాజు, మడవి కన్నయ్య (గమ్మలకోట, చింతూరు మండలం, పోలవరం జిల్లా). ఈ ఆపరేషన్‌లో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్, ఎస్సైలు నాగబిక్షం, ప్రవీణ్, సుమన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వాణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ప్రభాతవార్త కలెక్టరేట్ ఆగస్టు 24.

వైభవపేతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ సమీక్షి ంచారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమని, గణేష్ ఉత్సవాలు నిర్వహణకు అవసరమైన అనుమతులు నిబంధనలు మేరకే అందిస్తామని తెలిపారు. ప్రతి గణేష్ మండపానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాలు ఏర్పాటు చేసే సమయంలో ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, పూర్తి రోడ్డు ఆక్రమించేలా మండపాలు ఏర్పాటు చేయరాదని సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షాక్ సర్క్యూట్ కి అవకాశాలు లేకుండా ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేయరాదని అన్నారు. అనవసరంగా భారీ సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో గణేష్ నిమజ్జనానికి అవసరమైన నీటి సరఫరా పై ప్రత్యేక కార్యాచరణ



ప్రణాళిక రూపొందించాలని అన్నారు. నీటిని ఎక్కడ నుంచి తీసుకురావాలి, ఎలా నిల్వ చేయాలనే అంశాలపై ముందుగానే చర్యలు ప్రారంభించాలని, నిల్వ సాధ్యం కాని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించాలని అధికారుల ను ఆదేశించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన బారికేడ్లు, క్రేన్లను, త్రాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం విక్రయాలు జరగ కుండ మద్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్ట్ లో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి నిరంతర పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షి ంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మత్తులు చేసే మెకానిక్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకు క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపునకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టువారిగా నియమించాలని, పెంబర్లతో ముందుగానే చర్చించి వారికి విధులు షిఫ్ట్ వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, వైద్య తదితర అత్యవసర సేవల సంప్రదింపు వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్ ముందుగానే సిద్ధం చేయాలని, నిమజ్జనం రోడ్లలో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాలు తరలింపులకు ప్రత్యేకంగా పర్యవేక్షి ంచాలని సూచించారు. నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతి వినాయక మండపాన్ని రిజిస్టర్ చేసి, అక్కడ చేపడుతున్న ఏర్పాట్లు వివరాలను ముందుగానే సేకరించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా ఉన్న ఇంటర్నెట్, టీవీ కేబుల్ లను సరి చేయాలని సూచించారు. ప్రతి గణేష్ మండపానికి ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యుత్ కలెక్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లైన్ మ్యాన్ ద్వారా విద్యుత్ కనెక్షన్ అందేలా చూడాలని, ప్రజల స్వయంగా విద్యుత్ కలెక్షన్ ఏర్పాటు చేసుకుని ప్రమాదాలు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాల జరిగేలా శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. నిమజ్జనం రోజున శోభాయాత్ర, చివరి పూజా కార్యక్రమాలు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రణాళిక చేసుకోవాలని కోరారు. విగ్రహాల తరలింపునకు అవసరమైన వాహనాలను ముందుగానే బుక్ చేసుకోవాలని, రూట్ మ్యాప్ ను ముందుగానే ఖరారు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ కమిటీలు, అధికారులు సమన్వయంతో నిమజ్జన రూటు మ్యాపులు ఖరారు చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, అవసరమైన డ్రైవర్లు, మెకానికులను అందుబాటులో ఉంచాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ సెప్టెంబర్ 15లోగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని తెలియజేశారు. నిమజ్జన రూట్లల్లో స్ట్రీట్ లైటింగ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రతి సంవత్సరం అధికారులు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. ఈసారి కూడా అధికారులు, పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఫైర్, వైద్య శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రస్తుతం మున్నేరు నదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన నీటిని ముందుగానే అందుబాటులో ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం పాయింట్ల వద్ద కనీసం 7 ఫ్లాట్ ఫామ్ లు, 7 క్రేన్లు ఏర్పాటు చేయాలని కోరారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి, సెప్టెంబర్ 23న నిమజ్జనం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి గణేష్ మండపానికి అవసరమైన అనుమతులు త్వరగా మంజూరు చేయాలని, ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని ప్రతి మండపానికి అందేలా చూడాలని కోరారు. నిమజ్జనం రోజున నిర్వహించే శోభాయాత్ర లో రోడ్డు మరమ్మత్తులు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, విగ్రహాల తరలింపులో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాల వద్ద అక్రమ విద్యుత్ కలెక్షన్ లేకుండా, రోడ్లను పూర్తిగా ఆక్రమించకుండా ఉత్సవాలు నిర్వహించేలా కమిటీ సభ్యులు సహకరిస్తారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు, జరిగేలా పోలీసు, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. అనంతరం గణేష్ మండప నిర్వాహకులకు సూచనలు తెలుపుతూ ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్, సిపి ఆవిష్కరించారు. సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీవో ఎం శ్రీనివాస్, సీఈవో దీక్షా రైన, విద్యుత్ ఎస్ ఈ. శ్రీనివాస చారి, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రామారావు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, తంబాద్రి ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ వినోద్ లహోటి, కింగ్ ప్రెసిడెంట్ జి విద్యాసాగర్, జనరల్ సెక్రెటరీ కె జయపాల్ రెడ్డి, కన్వీనర్ గంధం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వైద్యరంగంలో నవశకం...

**50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభానికి సిద్ధం..**

**మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**రూ.23.75 కోట్లతో అత్యాధునిక భవనాలు**

**మరియు సదుపాయాల కల్పన**

**కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యం**

**తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారికి అత్యాధునిక**

**క్రిటికల్ కేర్ సేవలు**

**హైదరాబాద్కు తరలింపు అవసరం తగ్గే అవకాశం**

**మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో**

**సాకారమైన కీలక ప్రాజెక్టు**

ఖమ్మం వైద్య విభాగం ఆగస్టు 24 (ప్రభాత వార్త )

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజారోగ్య చరిత్రలో మరో కీలక అధ్యాయానికి నాంది పలికేందుకు ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిద్ధమైంది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రి గడప తొక్కే రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన అత్యాధునిక 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు. తీవ్రమైన అనారోగ్యంతో, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకునే రోగులకు సత్వరమే అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ఈ సదుపాయం ఎంతో దోహదపడనుంది. ఇది కేవలం ఒక భవన ప్రారంభోత్సవం కాదు... ఖమ్మం జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం వేసిన మరో దృఢమైన అడుగుగా వైద్య వర్గాలు అభివర్ణిస్తున్నాయి. సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష ్యంగా మంత్రి తుమ్మల వేసిన అడుగులు కృషి నేడు ఫలించింది. రూ. 23.75 కోట్లతో రూపుదిద్దుకున్న అధునాతన నిర్మాణం... ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 23.75 కోట్ల భారీ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. 2023 జూన్ 7న జారీ అయిన జీవో ఆర్టీ నంబర్ 311 ద్వారా ఈ అనుమతులు లభించడంతో నిర్మాణ పనులకు వేగం పెరిగింది. రూ. 12.66 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ ప్రక్రియ చేపట్టగా, 2.79 శాతం తక్కువ ధరకే కాంట్రాక్టు ఖరారు కావడం విశేషం. ఇప్పటివరకు నిర్మాణానికి సుమారు రూ. 15.27 కోట్లు వెచ్చించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వైద్య పరికరాలకు రూ. 8.48 కోట్లు కేటాయింపు.. మంజూరైన మొత్తం నిధుల్లో నిర్మాణ వ్యయం పోను మిగిలిన రూ. 8.48 కోట్లను అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పుకు వినియోగించనున్నారు. దీనితో కేవలం భవనం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంకేతిక సదుపాయాలు కూడా అందు బాటులోకి రానున్నాయి. ఫలితంగా క్రిటికల్ కేర్ చికిత్సలో నాణ్యత మరింత మెరుగుపడనుంది. నాలుగంతస్తుల్లో సమగ్ర వైద్య సదుపాయాలు.. నాలుగు అంతస్తుల్లో విశాలంగా నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ బ్లాక్లో రోగుల అవసరాలకు అనుగుణంగా వివిధ విభాగాలను ఏర్పాటు చేశారు. రెండు ఐసీయూ విభాగాల్లో 20 పడకల చొప్పున 40 పడకలు 20 పడకల జనరల్ వార్డు 5 పడకల డయాలసిస్ వార్డుగుండెపోటు, రోడ్డు ప్రమాదాలు, తీవ్ర శ్వాసకోశ సమస్యలు, మూత్రపిండాల వైఫల్యం తదితర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు అవసరమైన క్రిటికల్ కేర్ సేవలను ఒకే చోట అందించే అవకాశం ఏర్పడనుంది. హైదరాబాద్కు తరలింపు అవసరం తగ్గే అవకాశం.. ఇప్పటివరకు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులను మెరుగైన క్రిటికల్ కేర్ కోసం హైదరాబాద్ వంటి నగరాలకు తరలించాల్సిన పరిస్థితి ఉండేది. ఈ క్రమంలో ప్రయాణ సమయం కీలకంగా మారేది. తాజాగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనే అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి రానుండటంతో అత్యవసర సమయంలో విలువైన సమయం ఆదా కావడంతో పాటు రోగుల ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఖమ్మం జిల్లావాసులతో పాటు చుట్టుపక్కల మండలాలు, పొరుగు జిల్లాల ప్రజలు కూడా ఈ సదుపాయం ద్వారా ప్రయోజనం పొందనున్నారు. ప్రభుత్వ వైద్యానికి మరింత బలం.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యం. అందులో భాగంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ అందుబాటులోకి రానుండటం జిల్లా వైద్య రంగానికి ఒక కీలక ముందడుగుగా నిలవనుంది. నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభం.. సుదీర్ఘ నిర్మాణ ప్రక్రియను పూర్తి చేసుకున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నేడు లాంఛనంగా ప్రారంభం కానున్న ఈ అత్యాధునిక వైద్య సదుపాయం ఖమ్మం ప్రభుత్వ వైద్య సేవల చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించనుంది.



# ఖమ్మం నిరుద్యోగులకు శుభవార్త

**ఉచితంగా ఎస్సై, కానిస్టేబుల్ కోచింగ్**

**ఖమ్మంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో గొప్ప ప్రారంభం**

ఖమ్మం, ప్రభాతవార్త:



పోలీసు ఉద్యోగం సాధించాలన్న కలను నెరవేర్చుకునేందుకు సిద్ధమవుతున్న ఖమ్మం యువతకు రైట్ చాయిస్ అకాడమి వారు ఖమ్మంలోనే ఉచితంగా ఎస్సై, కానిస్టేబుల్ కోచింగ్ అందించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో రైట్ చాయిస్ అకాడమి సహకారంతో త్వరలో ఈ ఉచిత శిక్షణ ప్రారంభం కానుంది. ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకురాలు షహెలా జావెద్ కోరారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పోలీసు ఉద్యోగాల కోచింగ్ కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసి హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మంత్రి పొంగులేటి ఈ నిర్ణయం తీసుకున్నారని ఆమె తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఇది గొప్ప అవకాశమన్నారు.

**హైదరాబాద్ ఫ్యాకల్టీతో క్లాసులు..**

పోటీ పరీక్షల్లో అనుభవం ఉన్న హైదరాబాద్ ఫ్యాకల్టీతోనే తరగతులు నిర్వహించనున్నారు. పరీక్షల సరళికి అనుగుణంగా ప్రతిరోజూ మాక్ టెస్టులు నిర్వహించి, విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయనున్నారు. అంతేకాకుండా అవసరమైన ప్రింటెడ్ స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా అందించనున్నారు. అధిక ఫీజులు చెల్లించి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మంలోనే అన్ని సౌకర్యాలతో శిక్షణ పొందే ఈ అవకాశాన్ని వదులుకోవద్దని షహేలా జావెద్ పిలుపునిచ్చారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

జనగామ, ఆగస్టు 24 ప్రభాతవార్త :

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వచ్చిన అర్జీలను పరిశీలిస్తూ ఆర్జీదారుల సమస్యలను పూర్తిగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణచర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి వినతిపై నిర్లక్ష్యం లేకుండా స్పందించి, నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈసందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి 186దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ ఎన్పీడీసీఎల్ సంపత్‌రెడ్డి, గృహ నిర్మాణశాఖ పీడీ మాత్రునాయక్, డీపీవో వెంకటేశ్వర్లు, వివిధశాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాంచంద్రాపురం పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం బహుకరణ

బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే మంచి ఉద్దేశంతో రాంచంద్రాపురం గ్రూప్‌సభ్యులు దానయ్య, ఆముదల భూపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కొన్నె బాలరాజు, నర్మెట్ట ఆంజనేయులు, గొట్ట చంద్రమౌళి తదితరులు ఉదారత చాటారు. సుమారు రూ.25వేల విలువైన నీటిశుద్ధి యంత్రాన్ని రాంచంద్రాపురం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకు సోమవారం బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.నరేంద్రాచారి ఆధ్వర్యంలో నీటిశుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. విద్యార్థుల ఆరోగ్యంపట్ల శ్రద్ధతో సేవాభావంతో ముందుకు వచ్చిన దాతలను ఉపాధ్యాయులు అభినందించారు. సహఉపాధ్యాయులు ఏ.సద్గుణాచారి, కె.ఐలయ్య పాల్గొన్నారు.

# ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక

జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :



జనగామలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాల (అటానమస్)లో 10వ తెలంగాణ బెటాలియన్ (వరంగల్) ఆధ్వర్యంలో నేషనల్ క్యాడెట్‌కార్ప్స్ (ఎన్‌సీసీ) క్యాడెట్ల ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను సోమవారం విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, దేశసేవా భావనను పెంపొందించే లక్ష్యంతో ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టారు. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ (సీటీ) కల్నల్ ఎస్.ఎస్.రామదురై, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏటీ) లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే దిశానిర్దేశంలో ఎంపిక కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్‌సీసీలో చేరేందుకు ఆసక్తిచూపిన విద్యార్థులకు వివిధ దశల్లో శారీరక సామర్థ్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి ఎన్‌సీసీ ఎంతో దోహదపడుతుందన్నారు. దేశసేవ, దేశభక్తి, సమాజ సేవపట్ల బాధ్యతను పెంపొందించేందుకు ఎన్‌సీసీ ఒకగొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా 10వ తెలంగాణ బెటాలియన్‌కు చెందిన సుబేదార్ అనిల్‌జాదవ్, హవిల్దార్ గణేష్ భోసలే అభ్యర్థులకు రన్నింగ్, సిటప్స్ తదితర శారీరక సామర్థ్యపరీక్షలు నిర్వహించారు. అభ్యర్థుల శారీరక దారుఢ్యం, సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం తుదిఎంపిక ప్రక్రియను చేపట్టారు. కళాశాల ఎన్‌సీసీ అధికారిణి డాక్టర్ టి.కళ్యాణి ఎంపిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, బెటాలియన్ సిబ్బందితో సమన్వయం చేశారు. ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై కళాశాల అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.

## బోనకొల్లూరు గ్రామ కాంగ్రెస్‌శాఖ అధ్యక్షుడిగా బోదాసు స్వామి

బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని బోనకొల్లూరు గ్రామ కాంగ్రెస్‌శాఖ అధ్యక్షుడిగా బోదాసుస్వామి వరుసగా రెండోసారి ఎంపికయ్యారు. పార్టీబలోపేతానికి కృషిచేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉన్నందుకు ఆయనపై విశ్వాసంతో మరోసారి బాధ్యతలు అప్పగించారు. మండలఅధ్యక్షుడు ఎండీ.మసూద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చిక్కుడు కల్పన కృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా సిద్దేశ్వర దేవస్థానం చైర్మన్ ఈదులకంటి వెంకటరెడ్డి, బాలకిషన్ గౌడ్, పిన్నింటి నారాయణరెడ్డి, చెరుకురి శ్రీనివాస్, ఎద్దు హరీష్, డైరెక్టర్లు చిక్కుడు మల్లేశం, దాచేపల్లి రాజయ్య, జిల్లా సందీప్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నీలరమేష్, బద్దిపడగ బాల్‌రెడ్డి, దెయ్యాల మహేష్, గుర్రపు బాలరాజు, రాంబాబు, కొండయ్య, భాస్కర్, బొట్టు గణపతి పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతుల స్వీకరణ

నర్మెట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



నర్మెట మండలకేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పలు వినతులు అందాయి. రెవెన్యూశాఖకు సంబంధించినవి 5, గృహనిర్మాణ శాఖకు సంబంధించినవి నాలుగు, ఐసిడిఎస్‌కు సంబంధించిన ఒకటి, ఇరిగేషన్ శాఖకు సంబంధించినవి ఒకటి మొత్తం 11 విన్నతులు వచ్చాయి. కార్యక్రమంలో తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, ఎంపీఓ ఉప్పుగళ్ళ సంపత్‌కుమార్, ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, ఆర్‌ఐ సింగారపు సాయిబాబా, ఏపీఓ రమాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ గద్దం సునీతాదేవి, లైన్‌మెన్ కిష్టయ్య, ఏఈఓ శంకర్, జగదీష్ సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో యువ నాయకత్వానికి పట్టం

బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :

బసిరెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కామిడీ బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బండకింది వెంకటేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు ఎండీ మసూద్, సర్పంచ్ సిద్దినర్సమ్మ మల్లయ్య, మైపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బైరగోని వెంకటయ్యగౌడ్, ఐలయ్య, కర్ణాకర్, గుట్ట చైర్మన్ ఈదులకంటి వెంకటరెడ్డి, జిల్లా సందీప్, చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, బాలకిషన్ గౌడ్, పిన్నింటి నారాయణరెడ్డి, దాచేపల్లి రాజయ్య, నీల రమేష్, బొట్టు గణపతి పాల్గొన్నారు.



## కేశిరెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా బాల్నెరమేష్

బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామ నూతన కాంగ్రెస్‌శాఖ అధ్యక్షుడిగా బాల్నెరమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన గ్రామకాంగ్రెస్ కమిటీ సమావేశంలో నూతనకమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎండీ.మసూద్, ఎన్నికల నిర్వాహకులు సిద్దులగుట్ట చైర్మన్ వెంకట్ రెడ్డి, గుర్రపుబాలరాజు, బాలకిషన్ గౌడ్, పిన్నింటి నారాయణరెడ్డి, జిల్లాసందీప్, నీలరమేష్, సిహెచ్ శ్రీనివాస్, గ్రామనాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొని నూతన గ్రామశాఖ అధ్యక్షుడుగా ఎన్నికైన బాల్నె రమేష్ కమిటీ సభ్యులకి అభినందనలు తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి ఎస్ఎస్‌సీ బ్యాచ్ అండ

బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌తోకలిసి చదువుకున్న మిత్రుడు ఎండీ.అన్వర్ పాషా తల్లి ఈనెల 19న మృతి చెందడంతో బ్యాచ్ మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. విఎస్‌ఆర్ నగర్ గ్రామంలో కుటుంబ సభ్యులకు బ్యాచ్ తరపున రూ.16వేలు ఆర్థికసహాయం అందజేశారు. కష్టకాలంలో మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన బ్యాచ్ సభ్యులను పలువురు అభినందించారు.

## 108లో ఆడ శిశువు జననం

నర్మెట, ఆగస్టు 24 ప్రభాతవార్త :

నర్మెట మండలంలోని మాన్‌సింగ్‌తండాకు చెందిన కునసోత్ అనితకు ఆదివారంరాత్రి పురిటి నొప్పులు రాగా కుటుంబ సభ్యులు 108సమాచారం అందించారు. ఈ క్రమంలో అనితను జనగామకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే పురిటినొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. పైలట్ రఘు, ఈఎంటి రాజు తల్లి బిడ్డలను ఎంసిహెచ్‌కు తరలించారు. కాగా, తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు.